Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్


సంపుటి : 01 సంచిక : 130 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం 18-05-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

## పాక్‌పై దౌత్య యుద్ధానికి
# భారత్ సిద్ధం

**న్యూఢిల్లీ :** యూరప్, మధ్యప్రాచ్యంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదానికి పాకిస్తాన్ కొనసాగుతున్న మద్దతును బహిర్గతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో పార్టీ సీనియర్ నాయకుడు శశి థరూర్ భాగం కానున్నారనే వార్తలను కేరళ కాంగ్రెస్ శుక్రవారం స్వాగతించింది. ఈ పరిణామాలపై స్పందిస్తూ, కేరళ కాంగ్రెస్ లో పోస్ట్ చేసింది. భారత్- పాక్ ఉద్రిక్తతల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ సమర్థంగా వ్యవహరించారంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యులు శశిథరూర్ ప్రశంసించారు. ఉగ్రవాదం విషయంలో దాయాది దేశానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. సొంత పార్టీలోనే శశిథరూర్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తమైంది. శశిథరూర్ లక్ష్మణ రేఖ దాటారని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. గత కొన్నేళ్లుగా శశిథరూర్‌కు, కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి మధ్య దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేరళ కాంగ్రెస్ నేతలు సమర్థించారు.




యూరప్, మధ్యప్రాచ్యంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదానికి పాకిస్తాన్ కొనసాగుతున్న మద్దతును బహిర్గతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో పార్టీ సీనియర్ నాయకుడు శశి థరూర్ భాగం కానున్నారనే వార్తలను కేరళ కాంగ్రెస్ శుక్రవారం స్వాగతించింది. ఈ పరిణామాలపై స్పందిస్తూ, కేరళ కాంగ్రెస్ లో పోస్ట్ చేసింది. దేశానికి ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ ప్రతినిధి అవసరమని పేర్కొంది. “ప్రధానమంత్రి మోదీ, ఆయన విదేశాంగ మంత్రి అంతర్జాతీయంగా విశ్వసనీయతను కోల్పోయిన సమయంలో, దేశానికి గౌరవం ఇచ్చే స్వరం అవసరం.
అందుకే బీజేపీలోని ప్రతిభ శూన్యతను గుర్తించి, దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి కాంగ్రెస్ నాయకుడిని ఎంచుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము” అని పోస్ట్ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత , ఉగ్రవాదంలో పాకిస్తాన్ పాత్రను ఎత్తిచూపడానికి

మిగతా 2లో

- ఎంపిల బృందాల ఖరారు
- శశి థరూర్‌కు కీలక స్థానం
- డిఎంకె నుంచి కనిమొళి
- రాహుల్ పేర్లు బుట్టదాఖలు
- ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే
- మజ్లిస్ పార్టీ నుంచి అసదుద్దీన్ ఒవైసీ
- ఉగ్రవాదంపై జాతి తరఫున సంఘటిత పోరు
- అన్ని పక్షాల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గళం
- పాక్ బండారం బయటపెట్టేందుకు కేంద్రం ప్లాన్..
- ప్రతినిధుల బృందంలో అసద్, శశిథరూర్‌కు చోటు!



## స్వయం సంఘాల గ్రూపులకు
# ఆరోగ్య భద్రత

- మహిళా సంఘాల సభ్యులకు యూనిక్ నెంబర్ లేదా క్యూఆర్ కోడ్ కలిగిన గుర్తింపు కార్డు
- ఆరోగ్య, ఆర్థిక పరమైన వివరాలతో కూడిన డేటాబేస్ తయారు
- ఈ కార్డు జారీ కోసం స్పెషల్‌డ్రైవ్ పెడతాం
- విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం ప్రారంభోత్సవంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఈనెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు

2లో

## అటవీ, అభయారణ్య చట్టాలకు లోబడి ఏజెన్సీల్లో పనులు పూర్తి చేయాలి: సీతక్క



**హైదరాబాద్:** ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులను అటవీ, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం ఈ పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. పిసిసిఎఫ్ డాక్టర్ జి సువర్ణ, ములుగు, మహబూబాబాద్ డిఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు ఈ సమావేశంలో

మిగతా 2లో

## హైఅలర్ట్.. కొనసాగుతున్న ఆపరేషన్ స్లీపర్ సెల్స్..




- భారీగా పట్టుబడుతున్న ఉగ్రవాద ఏజెంట్లు..

**హైదరాబాద్:** దేశమంతా హైఅలర్ట్ జోన్‌లోనే ఉంది. ఎక్కడికక్కడ స్లీపర్ సెల్స్ పట్టుబడుతుండడంతో.. భద్రతాబలగాలు మరింత అప్రమత్తమవుతున్నాయి. హర్యానాలో ఓ లేడీ యూట్యూబర్‌తో పాటు ఐదుగురు ఉగ్రవాద సానుభూతిపరులను నిఘా ఏజెన్సీలు అరెస్ట్ చేశాయి. మహారాష్ట్రలో ఇన్నాళ్లూ పరారీలో ఉన్న ఇద్దరు స్లీపర్ సెల్స్‌ను ముంబై ఎయిర్‌పోర్టులో పట్టుకున్నాయి భద్రతా ఏజెన్సీలు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం దాడి తర్వాత, స్లీపర్ సెల్స్‌పై మన బలగాలు మరింత ఫోకస్ పెంచాయి.

మిగతా 2లో



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తా - కిషన్ రెడ్డి

**హైదరాబాద్ :** ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు ఉంటాయని.. అభివృద్ధి పనుల్లో మాత్రం పార్టీలకు అతీతంగా ప్రజల కోసం పని చేస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బోరబండలోనిర్మించిన మంచినీటి రిజర్వాయర్ ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. చాలా సంవత్సరాలుగా ఈ రిజర్వాయర్‌ను పూర్తి చేయాలని రెహమత్‌నగర్ ప్రజలు ఆందోళన చేశారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.
ఎన్నో ఆందోళనల తర్వాత ఈ రిజర్వాయర్ పూర్తి అవ్వడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్‌కు స్థానం ఉందని తెలిపారు. గతం కంటే హైదరాబాద్ జనాభా 33 శాతానికి పెరిగిందని

మిగతా 2లో

## బానకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేయడమే నా జీవిత ఆశయం - చంద్రబాబు




**కర్నూలు :** రాయలసీమను సస్య శ్యామలం చేయడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కర్నూలు నగరంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కర్నూలు ఎయిర్పోర్ట్లో ఘన స్వాగతం లభించింది. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదికపై ఆయన ప్రసంగించారు. సీమలో సాగునీటి తాగునీటికి కొరత లేకుండా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ఇందులో భాగంగానే బానకచర్ల ప్రాజెక్టు పూర్తి చేయడమే తన ప్రధాన జీవిత ఆశయం అన్నారు.
నెలకొకసారి మూడో శనివారం రాష్ట్రం ను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. రైతు బజార్‌లు 1999లో తానే తీసుకువచ్చానన్నారు.మంచి ఉద్దేశ్యంతో రైతులకు గిట్టుబాటు ధరలు రావాలి వినియోగదారులకు మంచి కూరగాయలు అందించాలని లక్ష్యంతో తీసుకొచ్చామన్నారు. పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులు తీసుకొచ్చాం తెల్లవారు జామున

మిగతా 2లో

## భారత్‌తో సమగ్ర చర్చలు అత్యవసరం




2లో

- పాక్ విదేశాంగ మంత్రి ఇషాఖ్ పిలుపు
- పార్లమెంట్‌లో అత్యంత కీలక ప్రతిపాదన
- 2003 తరహా చర్చలకు దాయాది సిద్ధం

## సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు



2



## భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

- పాక్ ప్రధాని షెహబాజ్ ఒప్పుకోలు

**ఇస్లామాబాద్ :** ఇటీవలి ఆపరేషన్ సిందూరలో భాగంగా తమ దేశం భారతదేశపు క్షిపణుల దాడిలో తమ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసమైనట్లు పాకిస్థాన్ అంగీకరించింది. దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తొలిసారిగా శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు. తమ వౌమానిక స్థావరాలకు ఎటువంటి ముప్పు జరగలేదని ఇంతకాలం పాక్ సైన్యం, నాయకత్వం చెపుతూ వచ్చింది అయితే ఇందుకు భిన్నంగా షరీఫ్ అధికారిక ప్రకటన వెలువడింది. భారత్ క్షిపణుల దెబ్బ భరించాల్సి వచ్చిందని, తమ దేశ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన తెలిపారు. ఈ నెల పదవ తేదీన ఉదయ ంపూట నమాజులు ముగించుకుని తరువాత

మిగతా 2లో

సత్యమేవ జయతే



# భారత్‌తో సమగ్ర చర్చలు అత్యవసరం

**ఇస్లామాబాద్ :** పలు వివాదాస్పద సమస్యలపై పాకిస్థాన్ వెంటనే భారతదేశంతో సమగ్ర, సమ్మిశ్రిత చర్చలు జరపాలని ఆ దేశ విదేశాంగ మంత్రి ఇషాఖ్ దార్ పిలుపు నిచ్చారు. పహల్గాం ఉగ్రదాడి తరువాతి భారత్ ఆపరేషన్ సిందూర తరువాతి క్రమంలో పాకిస్థాన్ వైపు నుంచి ఈ విధమైన చర్చల ప్రతిపాదన రావడం కీలక పరిణామం అయింది. అదీ దేశ విదేశాంగ మంత్రి ఈ మేరకు పిలుపు ఇవ్వడం రాజకీయ , దౌత్య వర్గాలలో ఆసక్తికి దారితీసింది. దార్ శుక్రవారం ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ తన వ్యక్తిగత అభిప్రాయం తెలిపారు.

పాక్ ఉగ్రదాడులు , ప్రత్యేకించి పహల్గాం దాడి తరువాతి దశలో భారతదేశం చర్చల విషయంలో ఖచ్చితమైన రీతిలో నిలబడింది. పాక్‌తో ఇకపై ఎటువంటి చర్చలు అయినా, ద్వైపాక్షికంగా కేవలం పివకె తిరిగి అప్పగింత, ఉగ్రవాద నిర్మూలన ప్రాతిపదికనే జరగాలని తెలిపింది.

ఈ దశలో పాక్ పార్లమెంట్‌లో విదేశాంగ మంత్రి మాట్లాడారు. భారత్‌తో కాల్పుల విరమణ ఈ నెల 18వతేదీ వరకూ కొనసాగుతుందని తెలిపారు. అయితే ఇది తాత్కాలిక పరిణామం , పూర్తి స్థాయి సమగ్ర రాజకీయ చర్చలు ద్వారానే రెండు దేశాల సమస్యలు పరిష్కరించుకోవల్సి ఉందని పేర్కొన్నారు. ఇటీవల కాల్పుల విరమణ ప్రక్రియ పొడిగించాలని నిర్ణయించడం కీలక పరిణామం అయింది.

భారత్‌తో సమగ్ర రీతిలో చర్చలు జరగాల్సిందేనని ఉప ప్రధాని కూడా అయిన ఇషాఖ్ చెప్పడంతో ఈ చర్చల ప్రతిపాదనకు ప్రాధాన్యత ఏర్పడింది. చర్చలకు తాము సిద్ధమని ప్రపంచ దేశాలకు ఇప్పటికే తెలియచేశామని వివరించారు. భారత్ పాక్‌కు అందాల్సిన నదీ జలాలను నిలిపివేయరాదని, ఇది చట్ట విరుద్ధం అవుతుందని ,సింధ్రప్ట ఒప్పందం రద్దుకు దిగడం తాము యుద్ధ చర్యగానే భావించి తగు విధంగా స్పందించాల్సి ఉంటుందని తెలిపారు. పలు వివాదాస్పద అంశాల గురించి చర్చించడం ఈ సమగ్రరీతి సంప్రదింపుల పరిధిలోకి వస్తుంది.

ఇటువంటి కీలక చర్చలు ఇంతకు ముందు 2003లోజనరల్ పర్వేజ్ ముషారఫ్ పదవీకాలంలో జరిగాయి. ఇందులో కీలకమైన ఎనిమిది విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. ఉభయ దేశాల మధ్య అత్యంత వివాదాస్పద విషయాలు కూడా వీటిలో ఉన్నాయి. కాగా ఇటీవలి కాలంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలు అత్యంత కీలక విషయంగా భారతదేశం భావిస్తోంది. అయితే అప్పటి చర్చల ప్రక్రియ 2008 ముంబై దాడుల తరువాత నిలిచిపోయింది. ఒక్కరోజు క్రితమే పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా భారత్‌తో చర్చలకు తమ దేశం సిద్ధమని ప్రకటించారు.

# అటవీ, అభయారణ్య చట్టాలకు లోబడి ఏజెన్సీల్లో పనులు పూర్తి చేయాలి: సీతక్క

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్ఓఎఫ్ఆర్ చట్టం అడ్డు కాదని గుర్తు చేశారు. అందుకే అటవీ, అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. దుబ్బగూడం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని చెప్పారు. నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని సూచించిన మంత్రి సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం ఆమె తెలిపారు.

అటవీశాఖ అధికారులు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటిడిఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని సూచించారు. ములుగు నియోజకవర్గ ఏజెన్సీలో పెండింగ్ పనుల జాబితాను అటవీ శాఖ అధికారులకు అందించి ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ విభాగంతో సమావేశం చేసుకొని పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

**ఎలాంటి ఆటంకాలు కల్పించబోము**

మంత్రి సీతక్క ఆదేశాలతో కనీస రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని అటవీ అధికారులు చెప్పారు. అటవీ, అభయారణ్య చట్టాలు నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, కల్వర్టులు, లోకాజ్ వే వంటి వాటి నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని పిసిసిఎఫ్, అటవీ శాఖ అధికారులు, డిఎఫ్ఓలు హామీ ఇచ్చారు.

తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అటవీ అభయారణ్య చట్టాలు అంగీకరించని పక్షంలో దృఢంగా పటిష్టంగా ఉండేలా గ్రావెల్, మట్టి రోడ్ల నిర్మాణాలను చేపడతామని అటవీశాఖ అధికారులు మంత్రికి తెలిపారు.

# స్వయం సంఘాల గ్రూపులకు ఆరోగ్య భద్రత

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత(%నమ్మశ్రీప్ర ంవఎబతీఅ%) కల్పిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు యూనిక్ నెంబర్ లేదా క్యూఆర్ కోడ్ కలిగిన ఒక గుర్తింపు కార్డు జారీ చేసే విధానం అమల్లోకి తీసుకురావాలని అధికారులకు సిఎం సూచించారు. ఆరోగ్య, ఆర్థిక పరమైన వివరాలతో కూడిన డేటాబేస్‌ను తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇస్తున్న గుర్తింపు కార్డు స్థానంలో ఒక యూనిక్ ఐడీ కార్డు జారీ చేయడానికి ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టాలని సిఎం అధికారులకు సూచించారు.

ముఖ్యంగా మహిళలకు అవసరమైన హెల్త్ చెకప్ చేయించడం, హెల్త్ ప్రొఫైల్స్ తయారు చేయించడం, ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత సాయం అందించకుండా వైద్య పరీక్షలు నిర్వహించడం ద్వారా ముందస్తుగా ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా వారికి సాయం అందించవచ్చని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్‌లో వి హబ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఆవరణలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సిఎం రేవంత్ సందర్శించారు. మహిళా సంఘాలతో కలిసి పనిచేయడానికి సంబంధించి వివిధ సంస్థలకు మధ్య కుదిరిన అవగాహన ఒప్పంద పత్రాలను ముఖ్యమంత్రి సమక్షంలో మార్చుకున్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను ప్రోత్సహించాలని, వారిని ఆర్థికంగా నిలబెట్టాలని సిఎం రేవంత్ అన్నారు. ఆర్థిక క్రమ శిక్షణతో ముందుకు వెళుతున్నామని ఆయన తెలిపారు. దేశాన్ని గెలిపించే శక్తి మహిళలకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించిందని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. తెలంగాణ వన్ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం సాధించాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలన్నారు. ఆ లక్ష్య సాధనలో భాగంగానే మహిళలకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సిఎం రేవంత్ తెలిపారు.. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు 5 వేల రూపాయల మేరకు ఆదా అయ్యిందన్నారు. ఆర్టీసి కూడా లాభాల బాట పట్టిందన్నారు. ఆర్టీసి ద్వారా బస్సులను నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించామన్నారు. అవసరమైతే భవిష్యత్‌లో మరిన్ని బస్సులను కేటాయిస్తామన్నారు. రూ. 500 లకే సిలిండర్, పాఠశాలల నిర్వహణ మహిళా సంఘాలకే అప్పగించామని సిఎం రేవంత్ తెలిపారు.

**యూనిఫాం డ్రెస్సుల బాధ్యత కూడా సంఘాలకే...**

పాఠశాలల్లో విద్యార్థులకు కోటి 30 లక్షల యూనిఫాం డ్రెస్సుల బాధ్యత కూడా వారికే అప్పగించామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలు మాత్రమే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆడపడుచులకు పెట్రోల్ బంకులు పెట్టుకునే అవకాశం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నామన్నారు. ప్రఖ్యాత సాఫ్ట్ వేర్ కంపెనీలున్న హైటెక్ సిటీ దగ్గరలో మూడున్నర ఎకరాల స్థలంలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించామని సిఎం తెలిపారు. ఇలా ప్రతి చోటా, ప్రతి సందర్భంలోనూ మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నామన్నారు. మహిళా శక్తిని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారని, కానీ, ఆడబిడ్డలకు అప్పు ఇస్తే ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని, ఆర్థిక క్రమశిక్షణ తమ ఆడబిడ్డల సొంతమని ఆయన తెలిపారు.

**రూ.20 వేల కోట్లను తిరిగి చెల్లించారు...**

గతేడాది రూ.20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తే ఒక్క రూపాయి కూడా ఎగవేయకుండా ఎంతో ఆర్థిక క్రమశిక్షణతో తిరిగి ఆడబిడ్డలు చెల్లించారని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున సభ్యులను మహిళా సంఘాల్లో చేర్పించాల్సిన అవసరం ఉందని సిఎం తెలిపారు. ఆడబిడ్డలు వ్యాపారాల్లో నిలదొక్కుకున్నప్పుడే కుటుంబాలు ఆర్థికంగా నిలబడుతాయన్నారు. 1967లో చైనాతో, 1971లో పాకిస్తాన్ తో యుద్ధం జరిగిన సందర్భంగా ఇందిరా గాంధీ మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.

మహిళా శక్తి అండగా ఉంటే దేశం అభివృద్ధి పథం వైపు నడుస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువగా అంచనా వేయలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశానికి మహిళలు ఆదర్శమని, మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించినా ఘనత కాంగ్రెస్‌దేనని ఆయన తెలిపారు. ఈనెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారని సిఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ రెడ్డి, విహబ్ ప్రతినిధులు, వివిధ సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాక్‌పై దౌత్య యుద్ధానికి భారత్ సిద్ధం

ప్రభుత్వం ఒక ప్రధాన దౌత్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ప్రపంచ దేశాలకు దుష్ట పాకిస్థాన్ ద్వంద నీతి ఎండ కట్టేందుకు భారత్ ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా భారత్ తరుపున ప్రతినిధుల బృందాన్ని అయా దేశాలకు పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రణాళికలో భాగంగా దాదాపు 40 మంది ఎంపీలు పాల్గొంటారు.

వారిని ఏడు ప్రాంతీయ గ్రూపులుగా విభజించనున్నారు. ప్రతి గ్రూపులో 7-8 మంది సభ్యులు ఉంటారు. మే 22-23 తేదీల నుండి ప్రారంభమయ్యే 10 రోజుల వ్యవధిలో నాలుగు నుండి ఐదు దేశాలను సందర్శిస్తారని భావిస్తున్నారు. ఒక భారత విదేశాంగ వ్యవహారాల శాఖ అధికారి కూడా ప్రతినిధులతో కలిసి ప్రయాణించనున్నారు.

ఈ బృందంలో కాంగ్రెస్ ఎంపీలు శశి థరూర్, మనీష్ తివారీ, సల్మాన్ ఖుర్షీద్, అమర్ సింగ్‌లను సంప్రదించామని, వారు పాల్గొంటారని పిటిఐ పేర్కొంది. ప్రతినిధి బృందంలోని ఇతర సభ్యులలో బీజేపీ, టీఎంసీ, డీఎంకే, ఎన్‌సీపీ (ఎస్పీ), జేడీయూ, బీజేడీ, సీపీఐ (ఎం), ఏఐఎంఐఎం నాయకులు కూడా ఉన్నారు.

బీజేపీ నుంచి అనురాగ్ ఠాకూర్, అపరాజిత సారంగి చేరాలని భావిస్తున్నారు. సుదీప్ బంద్యోపాధ్యాయ (టీఎంసీ), సంజయ్ ఝా (జేడీయూ), సస్మిత్ పాత్ర (బిజెడి), సుప్రియా సూలే (ఎన్‌సిపి-ఎస్‌పి), కనిమొళి (డిఎంకె), జాన్ బ్రిట్టాస్ (సిపిఐ-ఎం), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఐఎం) వంటి ఇతర ఎంపీలను పరిశీలిస్తున్నారు. సంప్రదించిన పార్టీలలో ఒకదానికి చెందిన ఒక నాయకుడు పిటిఐకి మాట్లాడుతూ, మే 22 నాటికి విదేశీ మిషన్‌కు సిద్ధంగా ఉండాలని వారికి సూచించినట్లు సమాచారం. ప్రయాణ ప్రణాళికలతో సహా తుది వివరాలను %వీజూ% త్వరలో పంచుకుంటుందని చెప్పారు.

ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయనప్పటికీ, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పార్టీ నాయకత్వంతో ఈ ప్రణాళిక గురించి చర్చించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ పిటిఐతో చెప్పారు. పాకిస్తాన్‌పై వచ్చిన ఆరోపణలకు మద్దతుగా విదేశాంగ మంత్రిత్వ శాఖ, హోం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో సమన్వయంతో ప్రస్తుతం వాస్తవ పత్రాలు, కేసు ఆధారాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు.

విదేశాలకు 7 ఆల్ పార్టీ ఎంపీల బృందాలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మే 22, 23 తేదీల్లో ప్రపంచ దేశాలకు వేర్వేరు బృందాలు వెళ్లనున్నాయి. ఇదులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో బృందం అమెరికాకు వెళ్లనుంది. అలాగే తూర్పు ఐరోపా దేశాలకు బైజయంత్ పాండా నేతృత్వంలోని బృందం పర్యటించనుంది. డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని బృందం రష్యాకు, ఆగ్నేయాసియాకు వెళ్లే బృందానికి సంజయ్ ఝా నేతృత్వం వహించనున్నారు. ఇక, మిడిల్ ఈస్ట్ దేశాలకు రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో బృందాలు వెళ్తాయి. పశ్చిమాసియా దేశాలకు సుప్రియా సూలే నాయకత్వం వహించనున్నారు. ఆఫ్రికన్ దేశాలకు శ్రీకాంత్ షిండే నేతృత్వం వహిస్తారని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పాక్ ఉగ్రవాదం, దుశ్చర్యలను ఎండగట్టనున్నాయి భారత్ బృందాలు.

ఆపరేషన్ సిందూర తరువాతి క్రమంలో కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన బహుళ పార్టీల ఎంపిల ప్రతినిధి బృందంలో పేర్లు ఖరారయ్యాయి. పాకిస్థాన్ ఉగ్ర చర్యలను అనేక దేశాలకు వివరించడం, అంతర్జాతీయ వేదికలపై పాక్‌ను ఎండగట్టేందుకు భారత ప్రభుత్వం ఈ బృందాలను వచ్చే వారం నుంచి పంపిస్తోంది. ఈ ప్రతినిధి బృందంలో కాంగ్రెస్ తరఫున శశి థరూర్, డిఎంకె నుంచి కనిమొళి ఉంటారు.

అధికార పార్టీ బిజెపి నుంచి రవిశంకర ప్రసాద్, సంజయ్ ఝా ప్రాతినిధ్యం వహిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద చర్యల పాకిస్థాన్‌ను అన్ని విధాలుగా దెబ్బతీసే క్రమంలో చేపట్టిన దౌత్యస్థాయి పర్యటనలలో మొత్తం ఏడు ప్రధాన రాజకీయ పార్టీలకు చోటు కల్పించారు. పాక్‌ను ఏకాకి చేసేందుకు కేంద్రం చేపట్టే ఎటువంటి చర్యకు అయినా తమ వైపు నుంచి మద్దతు ఉంటుందని, జాతీయ భద్రతా కోణం పరిగణనలోకి తీసుకుంటామని విపక్ష నేతలు ఇప్పటికే ప్రకటించారు. బృందాలలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని ఏ స్థాయిలో ఉన్నా పూర్తి స్థాయిలో ఏరివేయాలనే పాలసీని భారత ప్రభుత్వం పాటిస్తుందని ఇప్పటికే మోడీ తెలిపారు.

పలు పార్టీల నుంచి కేంద్ర ప్రభుత్వం ఎంపిలను ఎంపిక చేసింది. ఎన్‌సిపి శరద్ పవార్ వర్గం నుంచి సుప్రియా సూలే, బిజెపి నుంచి బైజయంత్ జె పాండా, శివసేన తరఫున శ్రీకాంత్ షిండే బృందాలలో ఉంటారు. ఉగ్రవాదం ఏరివేతకు భారతదేశం జాతీయ స్థాయిలో పూర్తి ఏకాభిప్రాయంతో వ్యవహరించింది. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా స్పందన ఉంటుందని , బృందాల ఎంపిక ఇతర వివరాలను ఓ ప్రకటనలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ శనివారం తెలిపింది.

నిర్దిష్ట రీతిలో మాట్లాడగలిగే వారు. దేశ సమగ్ర విధానాన్ని వేదికల ద్వారా చాటి చెప్పగలిగే వారిని గమనించి వడబోతల తరువాత బృందాల్లోకి తీసుకున్నారని వెల్లడించారు. ఇక ప్రతినిధి బృందంలో అధికార ఎన్‌డిఎ నుంచి నలుగురు, ఇండియా కూటమి నుంచి ముగ్గురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీల ఎంపిలే కాకుండా ఈ టీంలలో ప్రముఖ దౌత్యవేత్తలు కూడా ఉంటారు. అత్యంత కీలక విషయాలు , ప్రత్యేకించి జాతీయ భద్రతా , సమగ్రత సమైక్యత వంటి విషయాలలో భారత్ అంతా కలిసికట్టుగా ఉంటుంది. ఉగ్రవాద వ్యతిరేక సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా బలీయంగా ప్రకటిస్తుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ స్పందించారు. విభేదాలకు తావు లేని రీతిలో రాజకీయాలకు , పార్టీల విధానాలకు అతీతంగా ఇప్పుడు మరో సారి జాతీయ ఐక్యత ప్రతిఫలించిందని తమ మంత్రిత్వశాఖ తరఫు ప్రకటనను మంత్రి వెలువరించారు. ఈ ప్రతినిధి బృందాలు సౌదీ అరేబియా, కువైట్, బహరైన్, అల్జీరియా ఒమన్, కెన్యా , దక్షిణాఫ్రికా , ఈజిప్టులలో పర్యటిస్తాయి. ఇక మరో బృందం జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా , మలేసియా, ఇండోనేసియాలకు వెళ్లుతుంది.

ప్రతినిధి బృందాలలో హైదరాబాద్ ఎంపి అసదుద్దిన్ ఒవైసి, రాజీవ్ ప్రతాప్ రూడీ, మనిష్ తివారీ, అనురాగ్ ఠాకూర్ వంటి పలువురు ఎంపిలు కూడా ఉంటారు. ఏ దేశం వెళ్లినా ఈ బృందం ద్వారా వెలిబుచ్చే సందేశాలు , పలువురు నేతలతో వారి చర్చలు, ప్రజలతో మమేకం కావడం వంటి విషయాలను ప్రపంచ వ్యాప్తంగా బలీయరీతిలో విన్పించేందుకు అవసరం అయిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రిత్వశాఖ తెలిపింది.

ఉగ్రవాద చర్యలకు పాల్పడుతూనే , అంతర్జాతీయ ఆర్థిక , ద్రవ్య సంస్థల నుంచి భారీ స్థాయిలో సాయం తీసుకునేందుకు పాకిస్థాన్ పలు రకాలుగా దౌత్య యత్నాలకు దిగడం , ఐఎంఎఫ్ నుంచి ఇప్పటికే పాకిస్థాన్‌కు భారీ స్థాయి ఆర్థిక సాయం అందిన దశలో దీనిని అడ్డుకునేందుకు ఇప్పుడు ఈ భారతీయ ప్రతినిధి బృందాలు రంగంలోకి దిగాయి.

ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశంగా పాకిస్థాన్ కీలక పాత్ర పలు సందర్భాల్లో రుజువు అయిన దశలో ఇప్పటికీ ఈ దేశానికి భారీ స్థాయి నిధులు అందడం చివరికి మనకు మనమే ఉగ్రవాద గోతిలో పడటమే అవుతుందని భారత దౌత్య వర్గాలు ఇప్పటికే అంతర్జాతీయ వేదికల్లో చాటిచెపుతున్నాయి.

**అనారోగ్యం ..బృందంలో చేరలేను కొందరు ఎంపిల వెల్లడి**

కేంద్రం తలపెట్టిన ఎంపిల దౌత్య ప్రతినిధి బృందంలో తాను చేరలేనని టిఎంసిఎంపి సుదీప్ బందోపాధ్యాయ శనివారం తెలిపారు. అనారోగ్య కారణాలతో తాను ఇందులో చేరేందుకు వీలు లేదని ఈ ఎంపి వివరణ ఇచ్చారు. తనకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ ఫోన్ చేశారని, అయితే తాను రాలేకపోతున్నానని తెలిపానని చెప్పారు.

# సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ :** సామాజిక వ్యవహారశైలిలో కొట్టొచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు (society cannot tell truth) అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి చేస్తా - కిషన్ రెడ్డి

అన్నారు.. నగరానికి ఎంతోమంది జీవనోపాధి కోసం వస్తుంటారని చెప్పారు. హైదరాబాద్‌లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గత పదేళ్లుగా హైదరాబాద్‌కు ఒక్క చుక్క అదనపు నీరు గోదావరి, కృష్ణా జలశయాల నుంచి రాలేదని అన్నారు. భాగ్యనగరంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని సిటీకి నీళ్లు ఎక్కువ కేటాయించాలని అధికారులను కోరారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించిన ప్లానింగ్‌ను కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సూచించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం అన్నిరకాలుగా కృషిచేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# బానకచర్ల ప్రాజెక్ట్ పూర్తి చేయడమే నా జీవిత ఆశయం - చంద్రబాబు

వచ్చేలా చేశాం.. వినియోగదారులకు ఫ్రెష్‌గా వెజిటేబుల్‌లో కనిపించేవన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో125 రైతు బజార్లు ఉన్నాయి.. రైతు బజార్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దినన్నట్టు వెల్లడించారు. ఓన్ ఇయర్ లో మంచి రైతు బజార్ గా చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న వాటి స్థానంలో 175 నియోజకవర్గాలలో 175 రైతు బజర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పి 4 మార్గదర్శిగా బంగారు కుటుంబం.. తీసుకురావాలన్నదే నా ఉద్దేశం అని అన్నారు చంద్రబాబు. 2029 లోపు జీరో ప్రావర్టి చేసే బాధ్యత నాదన్నారు ..పేద వారి ఇంట్లో వెలుగు తేవాలని కృషి చేస్తున్నాం. ఎవ్వరూ పేదవారుగా ఉండకూడదు.. అనేది తన లక్ష్యంగా చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్,స్టేట్ రజక ఫెడరేషన్ చైర్మన్ సావిత్రి, కేడీసీసీబీ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్,, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరీ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

ఈతకు వెళ్లానని ఈ దశలో తన సెక్యూర్డ్ ఫోన్ మోగిందని , తనకు సైనిక ప్రధానాధికారి జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ ఫోన్ చేశారని గుర్తు చేసుకున్నారు. దేశంలోని కీలకమైన నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌ను టార్గెట్‌గా చేసుకుని భారతదేశ అత్యంత శక్తివంతమైన క్షిపణుల దాడి జరిగింది. ఈ వైమానిక స్థావరం పరిసరాల్లోని కనుమలలోనే అత్యంత రహస్యంగా పాక్ అణ్వాయుధాలు దాచి ఉంచారని వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ నిల్వలకు ఏమైనా ముప్పు వాటిల్లిందా లేదా అనేది ప్రస్తావించకుండా పాక్ ప్రధాని క్షిపణి దాడులు జరిగాయి. వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వివరించారు. తెల్లవారుజామున తనకు దాడి గురించి సమాచారం అందిందని తెలిపారు. భారత క్షిపణి దాడులను తిప్పికొట్టేందుకు చైనా ఆయుధ సంపత్తితో పాటు స్వదేశీ పరిజ్ఞానపు రక్షణవ్యవస్థలను వాడామని చెప్పారు. అయితే వైమానిక స్థావరాలకు ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది చెప్పలేదు. సమీపంలో అణు స్థావరాలపై దాడి జరిగినట్లు, అక్కడ రేడియేషన్ జరిగి, స్థానికుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్నట్లు వచ్చిన వార్తలపై ప్రధాని స్పందించలేదు.

# హైఅలర్ట్.. కొనసాగుతున్న ఆపరేషన్ స్లీపర్ సెల్స్..

పెహల్గామ్ దాడిలో లష్కర్-ఎ-తోయిబాతో సంబంధం ఉన్న ఆరుగురు స్లీపర్ సెల్ సభ్యులే కారణం. స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ 20 ప్రదేశాలలో దాడులు చేసి, 15 మంది అనుమానితులను అరెస్టు చేసింది. ఇటు పంజాబ్‌లోనూ ఈ మధ్య ప్రమాదకర ఆయుధాలు బయటపడ్డాయి. రాకెట్ గ్రెనేడ్‌లు, హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఒక నగరాన్ని నాశనం చేయగల సామగ్రి మే 6న పట్టుబడింది. ఇది పనిగా భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. ముంబైలో శనివారం నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఇద్దరు ఉగ్రవాదులు అబ్దుల్లా ఫైయాజ్ షేక్, తల్హా ఖాన్ - విమానాశ్రయంలో అరెస్టు చేసింది. బాంబులతో నగరాన్ని నాశనం చేయాలని కుట్ర పన్నినట్లు సమాచారం. ఇంకా ఎంతమంది స్లీపర్ సెల్స్ ఉన్నారన్నదానిపై విచారణ జరుగుతోంది. నిందితులిద్దరూ 2023లో పూణెలో ఇంప్రూవ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైసెస్ తయారీ కేసులో వాంటెడ్ లిస్ట్‌లో ఉన్నారు. ఈ కేసు సందర్భంగా రెండేళ్లుగా ఇద్దరూ పరారీలో ఉన్నారు. అబ్దుల్లా ఫైయాజ్ షేక్ తల్హా ఖాన్, నుంచి తప్పించుకోవడానికి ఇండోనేషియాలోని జకార్తాకు పారిపోయారు. వారిపై ముంబై స్పెషల్ కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్‌లు జారీ చేసింది. ఒక్కొక్కరిపై రూ. 3 లక్షల రివార్డు కూడా ఉంది. ఇన్నాళ్లూ జకార్తాలో నక్కిన ఇద్దరూ.. ముంబైలో ఉగ్రవాద కార్యకలాపాలను కొనసాగించాలన్న ప్లాన్‌తో తిరిగి ఇండియాకు వచ్చారు. అయితే ఎన్ఐఏ వీళ్లిద్దర్నీ వలపన్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనూ స్లీపర్ సెల్స్ భయం పట్టుకుంది. మే 8న, స్థానిక స్లీపర్ సెల్స్ దాడులకు సిద్ధమవుతున్నాయని ఇంటెలిజెన్స్ హెచ్చరించింది. ఈ ఏడాది జనవరిలో వరంగల్‌లో పాకిస్తానీ ఉగ్రవాది మహ్మద్ జక్రియా అనే స్లీపర్ సెల్ అరెస్టయ్యాడు. గుజరాత్‌లోనూ ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యాయి. ఓడరేవులను, రైల్వే స్టేషన్‌లను, జనసమూహాలను లక్ష్యంగా స్లీపర్ సెల్స్ దాడి చేయవచ్చని ఇంటెలిజెన్స్ హెచ్చరించింది. దీంతో భద్రతా బలగాలు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నాయి.

# రోడ్డెక్కిన నిజాం కాలేజీ విద్యార్థులు

**- సెమిస్టర్ పరీక్షల హాల్‌టికెట్లు ఇవ్వడం లేదంటూ ఆందోళన**



**జియాగూడ, మే 17:** బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. తమ జీవితాలతో కాలేజీ ప్రిన్సిపాల్ చెలగాటం ఆడుతున్నారని శనివారం కాలేజీ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఎగ్జామ్స్ ఫీజు కట్టించుకొని ఇప్పుడు 75 శాతం అటెండెన్స్ లేదని హాల్ టికెట్స్ ఇవ్వడం లేదని డీగ్రీ సెకండ్, థర్డ్ ఇయర్‌కు చెందిన 350 మంది విద్యార్థులు ధర్నాకు దిగారు. ప్రిన్సిపాల్ రూమ్‌కు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. శనివారం జరిగే 6వ సెమిస్టర్ ఎగ్జామ్‌ను బహిష్కరించి తోటి విద్యార్థులు, అందరికి హాల్‌టికెట్స్ ఇస్తేనే ఎగ్జామ్ రాస్తామంటూ రోడ్డుపై బైఠాయించారు. ఓ విద్యార్థి మాట్లాడుతూ.. పరీక్షకు వారం ముందు హాల్ టికెట్ ఇవ్వాలి.. కానీ ఒకరోజు ముందు శుక్రవారం (16వ తేదీ) ఉదయం 11 గంటలకు హాల్ టికెట్లు అందజేశారని అన్నారు. మొత్తం 560 మంది విద్యార్థలలో 350 మంది విద్యార్థలకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. ప్రిన్సిపాల్‌ను అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. హాల్ టికెట్లు ఇవ్వకుంటే సెమిస్టర్ బైకాట్ చేసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. చివరకు పోలీసుల జోక్యంతో విద్యార్థులు శాంతించారు.

# కాంగ్రెస్ పాలన బాగుంది. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు. రాజకీయ వర్గాల్లో ఆసక్తి కర చర్చలు...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బిజెపి ఎంపీ రఘునందన్ రావు అభినందించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణిలో లేని ఎన్నో అంశాలు భూభారతిలో ఉన్నాయని ఆయన అన్నారు. భూముల రిజిస్ట్రేషన్ పౌరులకు న్యాయ సమృద్ధి లక్ష్యంగా రూపొందించిన చట్టం ఉపయోగపడే విధంగా తెలిపారు. రఘునందన్ రావు బిజెపి లో ఉంటూ కాంగ్రెస్ పార్టీని అభినందించడంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతుంది. ముందు ముందు రఘునందన్ రావ్ ఆలోచన ఎలా ఉందో కానీ బీజేపీ మాత్రం ఇలా ఎందుకు మాట్లాడడో అర్థం కావడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై బిజెపి పార్టీ అధిష్టానం ఎంపీపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి అని అనుకుంటున్నారు.

# వికారాబాద్ కు విద్యుత్ సామాగ్రి స్టోర్ ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్టేట్ సౌతార్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ లిమిటెడ్...



. సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లాకు టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ లిమిటెడ్... ఒక నూతన ఎలక్ట్రికల్ స్టోర్ ను కేటాయించింది దీనివల్ల జిల్లాలో ఏర్పడి విద్యుత్ సరఫరా సమస్యకు మరింత వేగవంతమైన పరిష్కార లభిస్తుందని ఇప్పటివరకు విద్యుత్ విద్యుత్ మరమ్మతులకు అవసరమైన సామాగ్రిని హైదరాబాద్ నుండి తెప్పించాల్సి వచ్చేది. ఇది ఆలస్యం కారణమే ప్రజలకు ఇబ్బంది కలిగించింది. ఈ నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్టోర్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్లు ఎప్పటి నుంచి కోరుతున్నారు వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించి విద్యుత్ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటినుంచి పరిష్కారం ప్రజలు కోరుకుంటున్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. నూతన ఏర్పాటుతో వికారాబాద్ జిల్లా విద్యుత్ సమస్యకు పరిష్కారం అవుతుందని అన్నారు.

# మంత్ర కి ఘన స్వాగతం నర్సాపూర్ నియోజకవర్గం చిలిప్ చేడ్ మండల కేంద్రంలో





సత్యమేవ జయతే న్యూస్/ ఫిలిప్ చెడ్‌భూ భారతి చట్టం... రైతుల చుట్టం... భూ భారతి రెవెన్యూ సదస్సుకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు.

# ధరణి ధరల చట్టం- భూభారతి పేదల చట్టం

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సత్యమేవ జయతే కొండాపూర్ 17 ఏప్రిల్. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు మాట్లాడుతూ గతంలో ధరణి పేరుతో వేరే ఎకరాలు పేదల భూములను లాక్కున్నటువంటి ప్రభుత్వానికి గుణపాఠంగా ఈ భూభారతి చట్టం ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున తీసుకురావడం జరిగింది ఈ చట్టంతో అనేక సమస్యలు పేదల సమస్యలు పరిష్కారం అవుతాయి తాసిల్దార్ నుంచి మొదలు పెట్టుకోండి ఆర్డిఓ వరకు భూమి సమస్యలు వారం రోజుల నుండి 30 రోజుల వరకు పరిష్కారం అవుతాయి దానికి ఉదాహరణంగా ఈ మండలంలోని రైతులు మాట్లాడుతూ చెప్పడం జరిగింది కొండాపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడం సంతోషంగా ఉందని ఈ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి దశలో తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు అలాగేనే ఇప్పటివరకు రాష్ట్రంలో 28 జిల్లాలు 28 మండలాలు పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసి ఈ భూభారతి సదస్సులు నిర్వహించడం జరుగుతుంది వీటిలో వచ్చినటువంటి సమస్యలను గ్రామాల్లో భూభార సదస్సు నిర్వహించి ఎక్కడి సమస్యలు అక్కడ పరిష్కారం చేయడం కోసం రెవెన్యూ యంత్రాంగం పనిచేస్తుందని ఆయన కొనియాడారు భూపాల చట్టం తేవడానికి దేశంలో 18 రాష్ట్రాల్లో ఈ చట్టం గురించి అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చాలని రాష్ట్ర క్యాబినెట్ ఒక నిర్ణయం తీసుకొని ఈ చట్టం తీసుకోవడం జరిగింది అందుకని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం రైతు ఏడిస్తే ఈ దేశానికి అన్నం పెట్టే రైతుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ చట్టంలో అనేక సవరణలు తీసుకురావడం జరిగింది అందుకని ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని భూమి సమస్యలను పరిష్కారం చేసుకోవాలని ఆయన సూచించారు అలాగని ఇప్పుడు ప్రస్తుతానికి సర్వే చేసే మెకానిజం 600 మంది ఉన్నారు భవిష్యత్తులో ఇంకా వెయ్యి మందిని నిర్ణయించి సమస్యలను తొందరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం పూనుకుందివైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ గారు మాట్లాడుతూ తెలంగాణ రైతులు భూమి హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసి సాధించుకున్నారు ఆ హక్కులను గత ప్రభుత్వం అరించి ధరణి పేరుతో వీళ్ళ ఎకరాలు భూమిని మాయం చేశాను ఇందిరమ్మ రాజ్యంలో 25000 ఎకరాల భూమిని నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసినటువంటి రైతులకు పంచడం జరిగింది. వారికి భూమి హక్కులు కల్పించారు హక్కులను కాలరాసినటువంటి ప్రభుత్వానికి ఈ భూభారతి చక్కటి గుణపాఠం చెప్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు...భూభారతి రెవెన్యూ సదస్సులో కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడుతూ ఇప్పటివరకు కొండాపూర్ మండలం పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైనప్పటి నుండి 24 గ్రామాల్లో భూ సదస్సులు నిర్వహించి భూభారతి చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగిందని అలాగే రైతుల భూముల సమస్యలను పరిష్కారం చేయడం కూడా వెంటనే రెవెన్యూ తహసిల్దారు ఆ రకంగా పరిష్కారం చేయడం జరిగింది ఇంకా ఈ సదస్సు తర్వాత భూభారత్తులు వచ్చినటువంటి భూ సమస్యలను పరిష్కారం చేయడం కోసం మా రెవెన్యూ సిబ్బంది ప్రయత్నం చేస్తుందని సభాముఖంగా చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో టీజీ ఐఎసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి నారాయణఖేడ్ ఎంపీ సురేష్ శెట్టి గారు శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి ఆర్ డి ఓ మరియు కొండాపూర్ తహసిల్దార్ బి అశోక్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మెచ్చిన చట్టం భూ భారతి రెవిన్యూ చట్టం.

## రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి.



సత్యమేవ జయతే మెదక్, నర్సాపూర్ మే 17: మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో చిలిపి చెడ్ మండలం శీలంపల్లి రైతు వేదిక వద్ద భూ భారతి చట్టాలపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర పిసిరిస్ట్ చైర్మన్ మెట్టు సాయి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మినిస్టర్ గా నేను మా స్వార్థం కోసం ఈ చట్టాన్ని చేయలేదు 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి అందులో ఉన్న ముఖ్యమైన అంశాలను తీసుకుని వేలాదిమంది అభిప్రాయాలను తీసుకొని మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూ భారతి చట్టం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు..

ఆనాడు ధరణి చట్టాన్ని తీసుకొచ్చారు కానీ సమస్యలు వస్తే దాన్ని పరిష్కరించే మార్గం చూపు లేదన్నారు దానికి కారణంగా భూములున్న ఆసాములు ఇబ్బంది పడ్డారని తెలిపారు. రైతుల భూ సమస్యలు గుర్తించే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మనిషికి ఆధార్ ఎలా ఉంటుందో అదే విధంగా భూదాన్ను కూడా ఈ చట్టంలో పెట్టడం జరిగిందన్నారు.

ఎక్కువగా భూములకు బౌండరీ లేకపోవడం మ్యాప్ లేకపోవడం వల్ల భూ సమస్యలు తలెత్తాయన్నారు. భూభారతి చట్టంలో సర్వే చేసి మ్యాపులు ఇచ్చి పాస్ బుక్ లో అప్లోడ్ చేస్తే శాశ్వతంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సర్వే నంబర్ కి గాని ఆ ఖాతాకి గాని భవిష్యత్తులో ఎప్పుడు ఇబ్బందులు రావనిఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ టైం లోనే భూములకు సర్వే మ్యాప్ రిజిస్ట్రేషన్ తో పాటు మీ పాస్ బుక్ లో కానీ మీ డాక్యుమెంట్ లో కానీ అప్లోడ్ చేసే కార్యక్రమాన్ని ఈ చట్టంలో ప్రవేశపెట్టనున్న అని తెలిపారు..

భూభారతి చట్టంలో రైతులకు డాక్యుమెంట్ సాఫ్ట్ కాపీ తో పాటు హార్డ్ కాటు కూడా అందించి జమాబంది కార్యక్రమాన్ని కచ్చితంగా ఏర్పాటు చేస్తామన్నారు. శిల్పిచేడ్ మండలంలో ఉన్న 16 రెవెన్యూ గ్రామాల్లో 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భూభారతి కోసం నాలుగు పైలెట్ మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ మండలాల్లో వచ్చిన దరఖాస్తుల్లో సాదా బైనామ కాకుండా మిగతా అంశాలన్నిటిని జూన్ రెండు నాడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఫారెస్టు రెవెన్యూ దేవాలయాలకు సంబంధించిన కొన్ని భూతాగాదాలున్న మాట వాస్తవమని భూ సమస్యలు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రత్యక్షంగా సర్వే చేసి శాశ్వతంగా ఆ భూ సమస్యలకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు పలు సూచనలు చేశారు. ధరణిలో ఏ సమస్య వచ్చినా సివిల్ కోర్టుకు పోవాల్సి వచ్చేదని కానీ భూభారతిలో ఎమ్మార్వో ఆర్డీవో అడిషనల్ కలెక్టర్ సీసీఎల్ ఏ స్థాయిలో తప్పు జరిగితే ఆ స్థాయిలో అప్పిల్కు వెళ్లే అవకాశం ఈ చట్టంలో వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు అంతే కాకుండా ప్రత్యేకంగా ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఎమ్మార్వో స్థాయి అధికారులతో వారి టీం మీ గ్రామానికి వస్తుందని భూభారతికి చట్టానికి సంబంధించి రెండు రోజుల ముందే మీకు దరఖాస్తు ఫారాలు ఇస్తారని మీ సమస్యలు ఇచ్చేసి అధికారులకు ఇస్తే మీ సమస్యను మీ గ్రామంలోని పరిష్కరించే విధంగా చూడడం జరుగుతుందన్నారు. రైతులెవరు భూభారతి చట్టం గురించి అభద్రతకు గురికా వద్దన్నారు

మీరు నచ్చిన మెచ్చిన చట్టమే భూభారతి చట్టం అన్నారు. పేదవాడికి మంచి కలిగించే ఉద్దేశం కొద్దీ ఈ చట్టాన్ని సవరించే అవకాశం కూడా కల్పించడం జరిగింది అన్నారు. భూభారతి చట్టాన్ని అమలు చేసే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వహించిన స్వార్థపూరితమైన ఆలోచనతో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే ఈ చట్టంలో ప్రొహిబిషన్ ఏర్పాటు చేశామని అలాంటి అధికారుల మీద కఠిన చర్యలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉంటాయని మంత్రి అధికారులను హెచ్చరించారు. అధికారులు మానవతా దృక్పథంతో ఉండాలని సూచించారు. ఇందులో ఏ రాజకీయ పార్టీ ముఖ్యం కాదు అన్నారు. రాష్ట్రంలో 32 మండలాలు భూభారత్ చట్టం తీసుకొచ్చామని జూన్ రెండు నాడు దాని ఫలితాలు ప్రజలకు అందుతాయి అన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నిటినీ పరిష్కరించాలన్నది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు..

ఈరోజు సాయంత్రం వరకు రాష్ట్రంలో సుమారు 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను భూభారతి చట్టం కోసం నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జూన్ రెండో తారీఖు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ట్రైని సర్వేయర్లని నియమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.. ప్రతి మండలము యూనిట్ చేసి సర్వేలను ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూస్తామన్నారు ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున 256 మంది సర్వేయర్లు ఉన్నారని మరో వెయ్యి మంది సర్వేయర్లు ఉండే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా 10,956 వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు దాని వలన గ్రామీణ ప్రాంతాల్లో మారుమూల ప్రాంతాల్లో నివసించే భూములు ఉన్న రైతులు రెవెన్యూ అధికారులు ఇబ్బంది గురయ్యారు అన్నారు. ప్రజల కోరిక మేరకు జూన్ రెండో తారీఖున 10,956 రెవెన్యూ అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. పేదవాళ్లలో బహు పేదవారికి ఇల్లు నిర్మించాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మొదటి విడతగా నాలుగున్నర లక్షల ఇండ్లు ఇస్తున్నామని అందులో భాగంగా నియోజకవర్గానికి 3500 చొప్పున ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి వివిధ స్థాయిలో ఆగిపోయిన వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ఆ శాఖ మంత్రిగా చెబుతున్నానని ఆయనస్పష్టం చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ. అందరికీ మెతుకు పెట్టిన జిల్లా మెదక్ జిల్లా అని కొనియాడారు కానీ మెదక్ మాత్రం ఇప్పటికీ వెనుకబడే ఉందన్నారు.

గత ప్రభుత్వం ధరణి తీసుకొచ్చి రైతులను గోస పెట్టిందని అలా ఈ ప్రభుత్వం ఉండకూడదని ఎంపీ రఘునందన్ రావు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.

రెవిన్యూ పరంగా ఉమ్మడి మెదక్ జిల్లాను విభజించారని. మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఎమ్మార్వో ఎంపీడీవో పోలీస్ స్టేషన్ కార్యాలయం లేవని వాటికి ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కింద నిధులు మంజూరు చేయాలని కోరారు. మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్షించి ప్రభుత్వ కార్యాలయం నిర్మించేలా కృషి చేయాలి అన్నారు.

ఆధార్ కార్డు ఇచ్చినట్లే రైతులకు భూభారతి చట్టంలో భూధాన్ కార్డు ఇవ్వాలని ఆలోచన మంచి పరిణామం అన్నారు.

గౌతాపూర్ గ్రామంలో 10 సంవత్సరాల నుంచి రైతులకు పట్టా పాస్ బుక్కు లేక వారు పండించిన ధాన్యాన్ని కూడా వారూ అమ్ముకునే పరిస్థితిలో లేదన్నారు వారంతా గిరిజన బిడ్డలేనని వారికి పాస్ బుక్ లు ఇప్పించి వారి సమస్యను పరిష్కరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని.

ఇదే విషయాన్ని నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా మంత్రి దృష్టికి తీసుకురాగా దానికి మంత్రి స్పందిస్తూ గౌతాపూర్ రైతుల సమస్యను త్వరలోనే పరిష్కరించి పట్టా పాస్ బుక్కులు ఇంటికి వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు.. చిన్న చిన్న విషయాలకు రైతులు కోర్టులకు వెళ్తున్నారని దానివలన కోర్టులపై భారం పడుతుందని ఇప్పటికే దేశంలో 5 కోట్ల కేసులు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.

భూభారతి చట్టంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద నా నియోజకవర్గంలో నా మండలాన్ని ఎంపిక చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతాయని భావిస్తున్నాన్నారు.

గతంలో ధరణిలో చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు

సాదా బైనామా కింద దరఖాస్తులు పెట్టుకున్న వారికి కూడా భూభారతిలో అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు భూమి తక్కువగా %బఅఒఱ% రైతులు ఎక్కువమంది ఉన్నారని అలాంటి వాటిని పరిష్కరించాలన్నారు.

మెదక్ జిల్లాలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉంది కాబట్టి రెవెన్యూ ఫారెస్టు సంబంధించిన భూతాగాదాలను పరిష్కరించాలన్నారు అలా శివంపేట మండలం నవ పేటకు సంబంధించి గ్రామం మొత్తం 1400 ఎకరాలు రెవెన్యూ ఫారెస్ట్ వల్ల ఒక్కరికి కూడా పట్టా సర్టిఫికెట్ ఇవ్వలేదు అన్నారు దాని స్పెషల్ కేసు కింద తీసుకొని ఆ సమస్యను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కొంగోడు, రత్నాపూర్ గ్రామాలకు సంబంధించి పరంపోగు భూములను పరిష్కరించాలని ఆమె మంత్రి దృష్టికి తీసుకెళ్లారు..

సిల్క్ సైడ్ మండలం కొత్తగా ఏర్పాటు అయిందని ఎంపీడీవో ఎంఆర్ఓ కార్యాలయం లేదని వాటికి నూతన భవనాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే నర్సాపూర్ %శ్రీశీ% ఆర్డీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీఎస్ భవనంలో నడుస్తుందని ఆడియో కార్యాలయం మంజూరు చేయాలని మంత్రిని కోరారు.. నర్సాపూర్ నియోజకవర్గంలో

గతంలో నర్సాపూర్లో నిర్మించిన 500 హత్నూరలో 140 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు చాలావరకు పెండింగ్లో ఉన్నాయని వాటికోసం నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు..

పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.. అంతారం గ్రామాన్ని కౌడిపల్లి రెవెన్యూలో కలపాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. రెవెన్యూ వివాదహిత మండలం గా చిలిపిచేడు మండలాన్ని తీర్చిదిద్దాం అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ సూచన ప్రకారం ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో 14 నాడు భూ భారతి చట్టం ప్రజలకు రైతులకు అంకితం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి మండలంలో అవగాహన సదస్సు నిర్వహించడం

జరిగిందన్నారు పాత ధరణి పోర్టల్ ఉన్న ఇబ్బందులను సరి చేసే విధంగా కొత్త భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. మండలంలో 16 రెవెన్యూ గ్రామాలను తాసిల్దార్ నేతృత్వంలోని బృందం తో పర్యటించి దరఖాస్తులు తీసుకున్నాం.. అని వివరించారు.

ఈ రెవెన్యూ సదస్సులో సుమారుగా 1000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. జూన్ రెండు నుంచి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తాం అని అన్నారు.

అనంతరం చిలిపి చెడు మండలంలో ఉన్న ఐదు మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. మెదక్ ఆర్డిఓ రమాదేవి నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి. నర్సాపూర్ తాసిల్దార్లు శ్రీనివాస్, ఆంజనేయులు సహదేవ్ ఆర్ఐ లు శ్రీహరి, సునీల్ సింగ్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

సత్యమేవ జయతే

ఆదివారం 18 మే 2025

# మొక్కలు నాటిన నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం. హేమలత



**రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే ఉపేక్షించది లేదు, దుకాణ యజమానిపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు**

**రైతులు కానీ ప్రజలు కానీ స్థిరాస్తులు క్రయవిక్రయాలు జరిపినప్పుడు రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

**బాల్యవివాహాలకు పాల్పడితే చట్టరీత్యా శిక్షించబడతారు**

**లైసెన్సు లేకుండా చిన్న పిల్లలకు వాహనాలను ఇస్తే చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు**

**ఏం. హేమలత జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, నర్సాపూర్**

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ సూచన మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో శివంపేట్ మండలం కొత్తపేట గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ఎం.హేమలత, చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ వారు పాల్గొని మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్న ముక్కలాంటి వాళ్ళని నిరంతరం కష్టపడి పంటలు పండించి ప్రజలందరికీ తినడానికి ఆహారాన్ని అందించిన రైతులు వ్యవసాయ రంగంలో పంటలు పండించేటప్పుడు కావలసిన వరి ధాన్యం కానీ ఎరువులు గాని విక్రదారులు చేసినప్పుడు రైతులకు కల్తీ ధాన్యాలను విక్రయిస్తే చట్టరీత్యా నేరం, విక్రయానికి పాలు పడ్డ దుకానుదారులపై చట్టరీత్య కఠినంగా చర్యలు తీసుకోబడి, కన్స్యూమర్ ఫోరం ద్వారా కొనుగోలు చేసిన రైతు నష్టపరిహారం పొందవచ్చు అన్నారు,రైతులు సేంద్రియ ఎరువులు వాడి నిత్యవసర కూరగాయలను, వరి ధాన్యాన్ని మంచి దిగుబడితో పంటలను పండించి పంటలను, నిల్వచేసి ఉపయోగించుకోవడం వల్ల అనారోగ్య పాలు కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చు అన్నారు, ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి మంచి ఆహార పదార్థాలతో పాటు, మంచి ఆక్సిజన్ ని అందించే వృక్షాలను కూడా పంట పొలాల్లో పెంచాలి అన్నారు, తద్వారా ప్రజలు స్వచ్ఛమైన ఆక్సిజన్ తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండడానికి ఆస్కారం ఉందన్నారు,రైతులు పంట పొలాల సమస్యలతో కానీ, ఆర్థికపరమైన సమస్యలతో కానీ చట్టపరమైన సమస్యలతో కానీ అధైర్య పడి ఆత్మహత్యలకు పాలు పడొద్దని, భూములకు సంబంధించిన ఏదైనా చట్టపరమైన సమస్యలు తలెత్తినప్పుడు దారిద్ర రేఖకు దిగువ ఉన్న వ్యక్తులు న్యాయ సహాయం కోసం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ని ఆశ్రయించవచ్చు అన్నారు,రైతులు స్థిరాస్తులను క్రయవిక్రయాలు జరిపినప్పుడు సంబంధిత రెవెన్యూ రికార్డులలో రికార్డును సరిచూసుకొని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ ద్వారా క్రయ,విక్రయాలుజరపాలని ,తద్వారా భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు,ప్రజలు మోటార్ వెహికల్స్ ని చిన్నపిల్లలకు ప్రయాణం చేయడానికి ఇవ్వవద్దని ప్రయాణం చేస్తే తద్వారా ప్రమాదాలకు గురై ప్రాణాలకు హాని జరిగే ప్రమాదం ఉన్నందున మోటార్ వెహికల్ యజమానులపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారని అన్నారు, ప్రతి ఒక్కరు వారి వారి మోటార్ వెహికల్ లకు లైసెన్సులు పొంది ఇన్సూరెన్స్ కూడా చేసి ఉండాలి అన్నారు,

అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల అనేకమంది కల్తీ ఆహారాన్ని కల్తీ కళ్ళు కల్తీ మద్యాన్ని సేవించి ప్రాణాలు కోల్పోతున్నారని, తద్వారా వారి పైనే వారి కుటుంబం ఆధారపడి ఉన్నందున కుటుంబం రోడ్డు పాలయ్యే ప్రమాదం ఉన్నందున కల్తీ కళ్ళు కల్తీ మద్యాన్ని సేవించవద్దన్నారు, కల్తీ కళ్ళు కల్తీ మద్యాన్ని విక్రయిస్తే ఎక్సైజ్ చట్టం ప్రకారం విక్రయించిన దుకాణదారు యజమానిపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు అన్నారు, 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలకు కానీ 21 సంవత్సరం నిండని మగ పిల్లలకు కానీ వివాహం చేస్తే వివాహం చేసిన తల్లిదండ్రులపై చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారు అన్నారు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలన్నారు, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా ఏర్పాటు చేసే న్యాయ విజ్ఞాన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, తేదీ: 14 జూన్ 2025 రోజు నర్సాపూర్ కోర్టు పరిధిలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు రాజీ చెయ్యదగ్గ కేసులలో రాజీ కుదుర్చుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ న్యాయవిజ్ఞాన సదస్సులో

నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.శ్రీనివాస్ గౌడ్, లీగల్ సర్వీస్ న్యాయవాది బి.స్వరూప రాణి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్ మధు శ్రీ శర్మ, శివంపేట్ మండల ఎంపీడీవో నాగేశ్వరరావు, శివంపేట్ మండల ఏ.ఎస్.ఐ. అంతన్నగారి సాయిలు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్.మౌనిక, పంచాయతీ దర్శి యాదగిరి, లీగల్ సర్వీస్ సోషల్ సర్వీస్ ఆక్టివిటీస్ న్యాయవాదులు, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, ప్రభు, రాజు నాయక్, మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. శ్రీధర్ రెడ్డి, న్యాయవాదులు కే. ప్రకాష్, కే.ఏ. శ్రీనివాస్ రావు, సాయిరాం, లీగల్ సర్వీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, మహిళలు, వృద్ధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై..ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆరోపణలు అర్థరహితం



సత్యమేవ జయతే - ధర్మారం

ధర్మారం : రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన ఆరోపణలు అర్థరహితమని బీఆర్ఎస్ అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి శ్రీధర్ శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఈశ్వర్ పై లక్ష్మణ్ కుమార్ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.

మాజీ మంత్రి ఈశ్వర్ ఆరు సార్లు ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. పలుమార్లు ఓటమిపాలైన లక్ష్మణ్ కుమార్ మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో జనాన్ని మభ్యపెట్టి ఏడుస్తూ సానుభూతి తో ఎమ్మెల్యేగా గెలిచాడని శ్రీధర్ ఎద్దేవా చేశారు. నాలుగు సార్లు ఈశ్వర్ చేతిలో ఓడిపోయిన లక్ష్మణ్ కుమార్ ఆయనను విమర్శించడం ఎంతో విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మంత్రిగా ఈశ్వర్ పనిచేసిన హయాంలో పీఏలపై లక్ష్మణ్ కుమార్ ఆరోపణలు చేయటం కాదని ఆయన అన్నారు.

ఈశ్వర్ ఎస్సీ, మైనారిటీ, దివ్యాంగుల, సీనియర్ సిటిజన్ శాఖలకు మంత్రిగా వ్యవహరించిన సమయంలో ఆయనకు పిఏలు అదే స్థాయిలో ఉంటారనే విషయాన్ని లక్ష్మణ్ కుమార్ కు అవగాహన లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఈశ్వర్, పిఏలు కమిషన్లు తీసుకున్నారని చేసిన ఆరోపణలు లక్ష్మణ్ నిరూపించగలారా..? అని శ్రీధర్ ప్రశ్నించారు. పిఏలపై ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ కు తగదని ఆయన స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి ఈశ్వర్ పై విమర్శలు పక్కనపెట్టి ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శ్రీధర్ హితవు పలికారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకువచ్చానని, జీవోలు వచ్చాయని ప్రకటించడం మినహా ఆయన చేసిందేమీ లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను లక్ష్మణ్ కుమార్ ఎందుకు పూర్తి చేయించడం లేదని శ్రీధర్ ప్రశ్నించారు.

ధర్మపురిలో మాతా శిశు దవాఖాన, నంది మేడారం లో 30 పడకల దవాఖానను ప్రారంభించడానికి ఎందుకు చొరవ చూపడం లేదని ఆయన పేర్కొన్నారు. గొల్లపల్లి మండలానికి ఈశ్వర్ మంత్రిగా పనిచేసిన సమయంలో గురుకుల పాఠశాల శాశ్వత భవనం నిర్మాణానికి రూ.17 కోట్లు నిధులు మంజూరు చేయించగా తానే నిధులు మంజూరు చేయించానని, ప్రజలను పక్కదారి పట్టించి ఇటీవల మళ్లీ అక్కడే ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెల్గటూర్ మండలం లో శాఖపూర్ గ్రామంలో నీటి ఎద్దడి ఉందని గ్రామస్తులు ప్రశ్నిస్తే వారిపై పోలీస్ కేసుల బనాయింపు జరగడం ఏమిటని అన్నారు. 2018 జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి జగిత్యాల కలెక్టర్ శరత్ పుణ్యమా అని ఈశ్వర్ ఎమ్మెల్యేగా గెలిచాడని లక్ష్మణ్ కుమార్ చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. లక్ష్మణ్ కుమార్ వేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ జరిపి ఈశ్వర్ ఎమ్మెల్యే విజయం సరైందేనని హైకోర్టు తీర్పును తీర్పును ఇవ్వగా లక్ష్మణ్ కుమార్ దీనిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ అగ్రికల్చరల్ కాలేజీని వెల్గటూర్ మండలం స్తంభంపెల్లికి తీసుకువచ్చినట్టు ఈశ్వర్ జీవో తీసుకు రాలేదనే సవాల్ పై లక్ష్మణ్ కుమార్ నిలబడాలని ఆయన పేర్కొన్నారు.

అగ్రికల్చరల్ కళాశాల రాకపోతే ప్రభుత్వం అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేసిందో లక్ష్మణ్ కుమార్ ప్రజలకు చెప్పాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత సంవత్సరం లోకి సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు, డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్, ఏర్పాటు బస్సు డిపో ఏర్పాటు లక్ష్మణ్ కుమార్ ఎందుకు ఏర్పాటు చేయించలేదని ఆయన ప్రశ్నించారు.

అసెంబ్లీ ఎన్నికల ముందు చెగ్యాం ముంపు బాధితులకు రూ.18 కోట్ల పరిహారం బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించగా దానిని తానే మంజూరు చేయించానని లక్ష్మణ్ కుమార్ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులకు సముచిత స్థానం కల్పిస్తుందని అంటున్న లక్ష్మణ్ కుమార్ కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రొటోకాల్ పాటించకుండా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను అవమానించిన దానిపై సమాధానం చెప్పాలని అన్నారు. ఇకనైనా ఈశ్వర్ పై లక్ష్మణ్ కుమార్ విమర్శలు చేయడం మానుకొని హుందాగా వ్యవహరించారని శ్రీధర్ హితవు పలికారు.

ఈ విలేకరుల సమావేశంలో మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల మాజీ అధ్యక్షుడు పూస్కురు జితేందర్ రావు, ఏఎంసి మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి , మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి రఫీ, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిట్ట తిరుపతి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు నాడెం శ్రీనివాస్, పార్టీ అనుబంధ శాఖ మండల అధ్యక్షులు దేవి నలినీకాంత్ దేవి వంశీకృష్ణ , పార్టీ నాయకులు ఏగ్గేల స్వామి, కోమటిరెడ్డి మల్లారెడ్డి, ఐత వెంకటస్వామి, కాంపల్లి చంద్రశేఖర్, ఆవుల లత, రెడపాక శ్రీనివాస్, గంధం నారాయణ, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణుగోపాల్, దీటి శ్రీనివాస్, గంధం తిరుపతి, సాయిరి కుమార్, రాగుల చిన్న మల్లేశం, పాలమాకుల తిరుపతిరెడ్డి, బొలిశెట్టి సుధాకర్, దేవి రాజారాం, నేరెళ్ల చిన్న లచ్చయ్య, పుట్ట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముదిమాణిక్యం భూమిపై ఆర్డీవో విచారణ

## ఇరు వర్గాలకు వివరించిన ఆర్డీవో మహేశ్వర్



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన రైతులు బోయిని గణేష్, దేవేంద్ర, కొమురయ్యలు ఇటీవల తన భూమిపై పట్టా భూమికి పాసుబుక్కులు ఇవ్వడం లేదని కలెక్టర్ ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఇరువర్గాల ఫిర్యాదుదారుల సమక్షంలో విచారణ చేపట్టారు. బోయిని కొమురయ్య కుటుంబానికి 2012 నాటికే వారికి 5.07 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు రికార్డు ఉంది. కానీ 215 ప్రభుత్వ సర్వే నెంబర్ లో 0.28 గుంటలకు భూమికి గాను 2013లో పట్టా సర్టిఫికెట్ జారీ చేయడం జరిగిందని , అట్టి సర్టిఫికెట్ కు అందుకు సంబంధించిన రికార్డుల నమోదు కార్యాలయ రికార్డులో నమోదు లేదు. డిస్ట్రిబ్యూషన్ రికార్డ్ (డిఆర్) లో కూడా లేదని, అసైన్మెంట్ రిజిస్టర్ లో సైతం ఎలాంటి ఆధారాలు లేవన్నారు.పట్టా సర్టిఫికెట్లో 2966 ఫైల్ నెంబర్ వేయడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్లు అప్పటివరకు కనీసం రిజిస్టర్లో పట్టా సర్టిఫికెట్లు నెంబర్ నమోదు కాలేదు అన్నారు. విచారణలో పూర్తిగా అవాస్తవంగా సర్టిఫికెట్ ఉన్న సర్టిఫికెట్ జరిగిందని ఆర్డీవో మహేశ్వర్ వివరించారు. అససైన్మెంట్ పట్టా సర్టిఫికెట్ లో ఎంతవరకు వాస్తవం లేదని అన్నారు. ఇందులో తాసిల్దార్ ముద్ధసాని రమేష్ కు ఏలాంటి సంబంధం లేదన్నారు, ఆరోపణలు నీరాధారం అని తెలిపారు. వీరి వెంట తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఆర్ఐ తార, బాధిత రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై కేసు : డీఎస్పీ జీవన్ రెడ్డి



సత్యమేవ జయతే - ఆదిలాబాద్

ఆదిలాబాద్ : నకిలీ పత్రాలు సృష్టించి ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి ప్రయత్నించిన సయ్యద్ షాబుద్దీన్, మహమ్మద్ అక్రమ్ లపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన అక్రమ్ అనే ఏ-2 నిందితుడు భుక్తాపూర్‌లోని మున్సిపాలిటీ ఖాళీ స్థలాన్ని ఆక్రమించాలని దురుద్దేశంతో తన బంధువైన సయ్యద్ షాబుద్దీన్ పై అక్రమ దస్తావేజులు సృష్టించాడని తెలిపారు. గత 35 సంవత్సరాలుగా మున్సిపాలిటీలో నివసిస్తున్నానంటూ అక్రమ పద్ధతిలో హౌస్ నంబర్‌ను తీసుకొని రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని పేర్కొన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ అధికారులు అతనిపై ఫిర్యాదు చేయగా ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని తెలిపారు.

మున్సిపాలిటీ సిబ్బంది పాత్ర పై పూర్తి దర్యాప్తు కొనసాగుతుందని , మున్సిపాలిటీ సిబ్బంది పాత్ర తెలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకునేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై పీడీ ఆక్ట్ నమోదుకు సైతం వెనుకాడబోడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి సునీల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలువపై అక్రమ నిర్మాణం.. బల్దియా కమిషనర్ కు బస్తీ ప్రజల ఫిర్యాదు



కరీంనగర్ : రామగుండం నగర పాలక సంస్థ 44వ డివిజన్ పరిధి రమేష్ నగర్ సమీపంలో కాలువ ఆక్రమణకు గురవుతుంది. ఈ విషయమై ఆ డివిజన్ ప్రజలు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగర పాలక కమిషనర్ (ఎఫ్ఏసీ) జే.అరుణ శ్రీకి ఫిర్యాదు చేశారు. రమేష్ నగర్ లోని ఇంటి నం. 15-2-331 యజమాని గడ్డం జయశంకర్ అనే వ్యక్తి కాలుపన ఆక్రమించి నూతన ప్రహరీ నిర్మాణం చేపడుతున్నట్లు అందులో పేర్కొన్నారు.

కాలువ నీరు దిగువకు వెళ్లకుండా అడ్డుగా ఫిల్లర్ నిర్మాణం చేపట్టడంవల్ల భవిష్యత్లో అందరికీ ఇబ్బందులు తలెత్తుతాయని అడిగితే తమపైనే దబాయిస్తున్నారని వాపోయారు. ఈ విషయంలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పైగా రోడ్డుకు అడ్డుగా ర్యాంపు నిర్మాణం కూడా చేపట్టారని తెలిపారు.. ఫిర్యాదు చేసి పక్షం రోజులు గడిచినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని బస్తీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈవిషయమై టౌన్ ప్లానింగ్ ఏసీపీని వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు. ఇదిలా ఉండగా రమేష్ నగర్, కళ్యాణ్ నగర్, ఎల్బీ నగర్ తదితర ప్రాంతాలలో ఇటీవల కాలంగా ఆక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నట్లు అనేక ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కోరుట్లలో బేకరీలు, రెస్టారెంట్లపై మున్సిపల్ అధికారుల కొరడా



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : పట్టణంలోని పలు రెస్టారెంట్లు, బేకరీలు, కిరాణా షాపులపై మున్సిపల్ అధికారులు శనివారం కొరడా ఝులిపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక మోర్ సూపర్ మార్కెట్, గీత భవన్ ఉడిపి హోటల్ తో పాటు పలు బేకరీ షాపుల్లో మున్సిపల్ అధికారులు అకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ మేరకు రెస్టారెంట్లు, మెస్ లో నిల్వ ఉంచిన ఆహర పదార్థాలు, గడువు తీరిన తినుబండారాల ప్యాకెట్ లు, నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులను స్వాధీనం చేసుకున్నారు. అపరిశుభ్రతమైన వాతావరణంలో తినుబండారాలు విక్రయిస్తున్న షాపు యజమానులకు రూ.23 వేల జరిమానా విధించారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడినచో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

వ్యాపారులు షాపుల నుంచి వెలువడిన తడి, పొడి, హానికారక చెత్తను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య వాహన సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు మహేష్, మున్సిపల్ సిబ్బంది జగదీష్, రాజు, రమేష్, రాజేష్, పాల్గొన్నారు.

## ముదిమాణిక్యం భూమిపై ఆర్డీవో విచారణ%

### ఇరు వర్గాలకు వివరించిన ఆర్డీవో మహేశ్వర్



సత్యమేవ జయతే - కరీంనగర్

కరీంనగర్ : మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన రైతులు బోయిని గణేష్, దేవేంద్ర, కొమురయ్యలు ఇటీవల తన భూమిపై పట్టా భూమికి పాసుబుక్కులు ఇవ్వడం లేదని కలెక్టర్ ఫిర్యాదు చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ శనివారం తహసీల్దార్ కార్యాలయంలో ఇరువర్గాల ఫిర్యాదుదారుల సమక్షంలో విచారణ చేపట్టారు. బోయిని కొమురయ్య కుటుంబానికి 2012 నాటికే వారికి 5.07 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు రికార్డు ఉంది. కానీ 215 ప్రభుత్వ సర్వే నెంబర్ లో 0.28 గుంటలకు భూమికి గాను 2013లో పట్టా సర్టిఫికెట్ జారీ చేయడం జరిగిందని , అట్టి సర్టిఫికెట్ కు అందుకు సంబంధించిన రికార్డుల నమోదు కార్యాలయ రికార్డులో నమోదు లేదు. డిస్ట్రిబ్యూషన్ రికార్డ్ (డిఆర్) లో కూడా లేదని, అసైన్మెంట్ రిజిస్టర్ లో సైతం ఎలాంటి ఆధారాలు లేవన్నారు.పట్టా సర్టిఫికెట్లో 2966 ఫైల్ నెంబర్ వేయడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్లు అప్పటివరకు కనీసం రిజిస్టర్లో పట్టా సర్టిఫికెట్లు నెంబర్ నమోదు కాలేదు అన్నారు. విచారణలో పూర్తిగా అవాస్తవంగా సర్టిఫికెట్ ఉన్న సర్టిఫికెట్ జరిగిందని ఆర్డీవో మహేశ్వర్ వివరించారు. అససైన్మెంట్ పట్టా సర్టిఫికెట్ లో ఎంతవరకు వాస్తవం లేదని అన్నారు. ఇందులో తాసిల్దార్ ముద్దసాని రమేష్ కు ఏలాంటి సంబంధం లేదన్నారు, ఆరోపణలు నీరాధారం అని తెలిపారు. వీరి వెంట తహసీల్దార్ ముద్దసాని రమేష్, ఆర్ఐ తార, బాధిత రైతులు, గ్రామస్తులు ఉన్నారు

## కాళేశ్వరంలో గాలి వాన బీభత్సం..

### సరస్వతి పుష్కరఘాట్ అస్తవ్యస్తం





సత్యమేవ జయతే - కాళేశ్వరం

కాళేశ్వరం : కాళేశ్వరంలో అకాల వర్షం బీభత్సం సృష్టించింది. వర్షం కారణంగా వీఐపీ ఘాట్, ఆలయ పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయి. భారీ ఈదురుగాలులకు అక్కడక్కడ ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీలు చినిగి రోడ్డుపై పడ్డాయి. రహదారులు బురదమయం అవడంతో పుష్కరాలకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గాలివాన బీభత్సానికి పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన టెంట్లు, చలువ పందిళ్లు నేలకూలాయి. వీఐపీ ఘాట్ వద్ద లైటింగ్, స్వాగత తోరణాలు దెబ్బతిన్నాయి. దీంతో సిబ్బంది వాటికి మరమ్మతులు చేశారు. పుష్కరఘాట్ వద్ద కూలిన చలువ పందిళ్లను తొలగించారు. కాగా, పుష్కరాలకు భక్తుల రద్దీ కొనసాగుతున్నది. మూడో రోజూ పెద్ద సంఖ్యలో భక్తులు రలివచ్చారు. నదిలో పుణ్యస్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు.

## సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాల పంపిణీ



సత్యమేవ జయతే - మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో 50 శాతం సబ్సిడీతో జీలుగ , జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ఆగ్రోస్ కేంద్రంలో సబ్సిడీ విత్తనాలను రైతులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయడం కోసం 50 శాతం సబ్సిడీపై జీలుగా, జనుము విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీలుగ 30 కిలోల బస్తా పూర్తి ధర రూ.4,275 ఉండగా 50 శాతం సబ్సిడీపై రూ. 2,137 చెల్లించాలని తెలిపారు.

జనుము 40 కిలోల బస్తా పూర్తి ధర రూ.5,020కు 50 శాతం సబ్సిడీపై రూ . 2,510కు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ కృష్ణ కిషోర్, మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్, నాయకులు జనార్దన్ రెడ్డి, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు.. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



సత్యమేవ జయతే - నిజామాబాద్

నిజామాబాద్ : పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్షించారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం 1977 ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని, తెలంగాణాలో ఒంటెలను కూడా వధించకుండా నిషేధం అమలులో ఉందని సూచించారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ ఎక్కడ కూడా గోవులు, ఒంటెలను వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు.

పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాలూర, పొతంగల్, ఖండ్ గావ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు, సాటాపూర్, యంచ, ఇందల్వాయి, ఉమ్మెడ, జన్నెపల్లి, మామిడిపల్లి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని సీ.పీ తెలిపారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు.నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వెనువెంటనే జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు.

సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్ రెడ్డి, పోలీస్, రెవెన్యూ, పశు సంవర్థక, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి : ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో




సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్

నాగర్ కర్నూల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ నాయక్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రపంచ అధిక రక్తపోటు దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి ( ఎ ా ం ́ ం బి , ం చ ా ం ́ ు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదం ప్రకారం రక్తపోటు స్థాయిని తెలుసుకొని అదుపులో ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవిత కాలాన్ని పెంచుకొని రక్తపోటును అదుపులో, నియంత్రణలో ఉంచుకోకపోవడం వలన గుండె, మూత్రపిండాల వైఫల్యం , పక్షవాతం వస్తుందని అన్నారు. అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్ అని, ఎటువంటి లక్షణాలు లేకుండానే శరీరంలోని మెదడు, కండ్లు, గుండె, రక్తనాళాలు మూత్రపిండాలు తదితర అవయవాలను నిర్వీర్యం చేస్తుందనారు.

30 సంవత్సరాల పైబడిన వారు ప్రతి ఒక్కరూ వారి రక్తపోటు స్థాయిని ప్రతి సంవత్సరం పరీక్షించుకుని తెలుసుకోవాలని సూచించారు. ఒకవేళ అధిక రక్తపోటు ఉందని గుర్తిస్తే ప్రాథమిక దశలోనే చికిత్స తీసుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతిరోజు తప్పనిసరిగా వ్యాయామం, నడవడం చేయాలని, మానసిక ఒత్తిడి తగ్గించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.వాణి, డాక్టర్ చింతపట్ల నీరజ్ కుమార్, డాక్టర్ రామకృష్ణారెడ్డి, డీపీవో రేనయ్య, ఎన్‌సీడీ నోడల్ పర్సన్ విజయ్ కుమార్, మల్లేష్ , డీపీఎంవో సుకుమార్ రెడ్డి, ఏఎంఓఆర్ శ్రీనివాసులు, పర్యవేక్షణ సిబ్బంది బాదం రాజేష్, జ్యోతి, జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ సురేష్ కుమార్, డివిఎల్ఎం కుమార్, ఆరోగ్య కార్యకర్తలు రమేష్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి చట్టాలపై కనీస అవగాహన ఉండాలి..




సత్యమేవ జయతే - ఆలంపూర్

ఆలంపూర్ : ప్రతి పౌరుడు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని అలంపూర్ సివిల్ కోర్టు జూనియర్ జడ్జి వైభవ్ మిథున్ తేజ అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు, హైకోర్టు సూచనల మేరకు శనివారం మండల న్యాయ సేవాసమితి ఆధ్వర్యంలో మానవపాడు మండలం మద్దూరులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు హక్కులతోపాటు బాధ్యత కలిగి ఉండాలన్నారు. వరదలు వచ్చినప్పుడు, ఏదైన అగ్ని ప్రమాదాలు జరిగి స్థిర చర ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయినప్పుడు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి చెక్ చేసుకుని, నమోదు చేయించుకోవాలన్నారు. విద్యతోపాటు విజ్ఞానం వస్తుందని చెప్పారు. ఆధునిక ప్రపంచంలో సౌకర్యాలు, కాలాన్ని బట్టి మనం కూడా జీవన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో పాటు వ్యాయామం చేస్తూ దినచర్యల్లో భాగంగా పౌష్టికాహారం తీసుకోవడంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. డబ్బు లావాదేవీల విషయంలో నోటి మాటలే కాకుండా పత్రాలు రాసుకోవడం వల్ల న్యాయపరంగా లబ్ధిపొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు నారాయణ రెడ్డి, శ్రీదర్ రెడ్డి, బార్ అసోసియేషన్ అద్యక్షుడు గవ్వల శ్రీనివాసులు, గజేంద్ర గౌడ్, ముందు, వెంకటేష్, తదితరులు డ్రంక్ అండ్ డ్రైవ్, విత్తనం, ఎరువులు కొనుగోలు బిల్లులు, భూముల క్రయవిక్రయాలు రిజిస్ట్రేషన్, బాండ్ పేపర్,ప్రామిసరి నోట్ చెల్లుబాటు, భూముల క్రయవిక్రయాల సంబంధించి సాదా బైనామ, కౌలు రైతుల చట్టం, 12 సంవత్సరాలకు మించి ఒకే వ్యక్తికి భూమి కౌలుకు ఇవ్వొద్దు, ఆ రైతు పేరు కాస్తులో(అనుభవ దారుడుగా) నమోదు కావడం వల్ల రైతుకు భూమిపై చట్ట ప్రకారం హక్కు ఏర్పడుతుందని వివరించారు. ఎస్ఐ తారక మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు గురించి వివరించారు. యువత మద్యానికి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సమాజంలో మండల ఉచిత న్యాయ సేవలను అనాథలు, ఎస్సీ, ఎస్టీలు, ఏడాదికి రూ.3 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న పౌరులు, యాచకులు సద్వినియోగం చేసుకునేందుకు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రశ్నలకు సూర్యాపేట అదనపు కలెక్టర్ పీచేముడ్



సత్యమేవ జయతే - సూర్యాపేట

సూర్యాపేట : సూర్యాపేట అదనపు కలెక్టర్ రాంబాబుకు చుక్కెదురైంది. శనివారం పెన్‌పహాడ్ మండలం అనంతారం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు రైతులు ప్రశ్నల వర్షాన్ని సంధించారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోలేక నానా యాతలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అదనపు కలెక్టర్‌తో పాటు వచ్చిన తాసీల్దార్ లాలునాయక్, ఏపీఎం అజయ్ నాయక్, ఇతర అధికారులు మమ అనిపించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పేరుకే ఏర్పాటు చేసినట్లు ఉందని రైతులు అన్నారు. కేంద్రం నిర్వాహకులు నుంచి మొదలు పెడితే.. కాంటాలు కాక ఒకపక్క, పాత, కొత్త గన్నీ బస్తాల పేరుతో మిల్లర్లు మెళికలు పెట్టడం. మరో పక్క ధాన్యం మాయిశ్చర్ వచ్చి కాంటాలు అయితే లారీలు రాక, మిల్లుల వద్ద దిగుమతి కాకపోవడం, ధాన్యం బాగాలేదని క్వింటాకు ఇంతని కటింగ్ ఒప్పుకుంటేనే దిగుమతి చేసుకుంటామని మిల్లర్లు చెప్పడం, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నట్లు తెలిపారు. ఈ ఘోరం ఏందని చెప్పుకుందామంటే ఏసీలకే పరిమితం అయిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. అప్పుడప్పుడు ఇలా వచ్చి అలా ఫొటోలు దిగి వెళ్లిపోవడం వారికి పరిపాటుగా మారిందని దుయ్యబట్టారు.

కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి నెల రోజులు దాటుతున్నా ఇంకా కాంటాలు కాకపోవడంతో రైతులు పట్టణ మార్కెట్, దళారులకు అడ్డికిపావుసేరు చొప్పున అమ్ముకోవడానికి ధాన్యాన్ని తీసుకుపోతున్నట్లు చెప్పారు. మిల్లర్లు, అధికారులు లాలూచీ పడడం, మిలర్లకు కళ్లెం వేయకపోవడంతో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నారని, దీంతో తమ బతుకులు బజారు పాలువుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

సత్యమేవ జయతే – నల్లగొండ

నల్లగొండ : రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనదని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని, పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు రైతులకు ఇచ్చే విత్తనాలను అవసరమైతే కంపసాగర్ వంటి వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లో తనిఖీ చేయించుకోవాలని సూచించారు.

విత్తన డీలర్లు తప్పనిసరిగా షాపు ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలను ఫ్లెక్సీల ద్వారా వెల్లడించాలన్నారు. అలాగే నకిలీ విత్తనాలను, ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని, రైతులకు విత్తనాలను అందించడంలో ఒక డీలర్‌గా కాకుండా, సాటి మనిషిగా ప్రవర్తించాలన్నారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సహకారంతో ఈ- పాస్ యంత్రాలు అందజేస్తున్నందున కోరమండల్ కంపెనీ టెక్నికల్ స్టాఫ్ ను పెంచాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే సమస్యను అధిగమించే విధంగా కృషి చేయాలని తెలిపారు. విత్తనాలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆమె వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండో జిల్లాగా నల్లగొండ నిలిచిందన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతోనే ఇది సాధ్యమైందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, ఇప్పటికే 5 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు.

విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలు

జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ.. వచ్చే వానకాలం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. 5 లక్షల ఎకరాల్లో వరి, 5 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి పండించే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అయితే వరితో పాటు, ఇతర పంటలను సాగు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ప్రత్యేకించి 20 వేల ఎకరాల్లో కంది సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని,





వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని డీలర్లు సరైన, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. ఈ సీజన్ నుండి ఎరువులన్నింటిని ఈ పాస్ యంత్రం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, కోరమండల్ ఫర్టిలైజర్ సహకారంతో జిల్లాలోని 973 మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో కోరమండల్ ఎరువుల కంపెనీ సీజీఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు, రామ్మూర్తి, రవి, రాజేందర్, హర్ష తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంద మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి : షాబాద్ ఎంఈవో

సత్యమేవ జయతే – రంగారెడ్డి

రంగారెడ్డి : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని షాబాద్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్‌నాయక్ కోరారు. శనివారం షాబాద్ మండలంలోని ఎల్గొండగూడ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో 40 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తుండగా, అందులో నుండి 25 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేపడుతున్నట్లు వివరించారు. అర్హత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులచే విద్యార్థులకు పాఠాలు బోధించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రహారీ గోడ గేట్ అదే గ్రామానికి చెందిన



దాత రవీందర్‌రెడ్డి ఏర్పాటు చేయిస్తున్న గేట్‌కు భూమిపూజ చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, యాదయ్య, బలరాం, శ్రీనివాసచారీ, మల్లారెడ్డి, సతీశ్, రవి, శేఖర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపైనే రైతుల కల్లాలు.. జంకుతున్న ప్రయాణికులు

సత్యమేవ జయతే – మెదక్

మెదక్ : రైతులు రోడ్లపై ధాన్యం రాశులు పోయడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్లపైనే కల్లాలు చేయడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ రోడ్లపైనే రైతులు కల్లాలు చేయడం దారి పొడవునా వచ్చిపోయేవారికి ఇబ్బందిగా మారుతుంది. నడిరోడ్డుపై వరి ధాన్యం కుప్పలు కుప్పలు వేసి అక్కడనే నూర్పిల్లు చేయడంతో ఆయా రోడ్లలో వెళ్లాలంటేనే ప్రయాణికులు భయపడుతున్నారు.

రాయపోల్ మండలంలోని సయ్యద్ నగర్, మంతూర్ గ్రామాల్లోని రోడ్లపైనే కిలోమీటర్ పొడవునా కల్లాలు చేయడంతో రాకపోకలకు పెద్ద వాహనాదారులు పడుతున్న ఇబ్బందులు అనేకంగా ఉన్నాయి. గతంలో ఈ రోడ్లపై పరిధాన్యం కుప్పలు వేయడంతో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. అయినప్పటికీ రైతులు రోడ్లపైనే వరికుప్పలు నిల్వ చేయడంతో వాహనదారులకు నిత్యం తలనొప్పిగా మారింది. ఈ రూట్లో పరిధాన్యం కుప్పలు. చాలావరకు ఉండడంతో ప్రయాణికులు మరో దారిన వెళ్లాల్సి వస్తుంది.

రోడ్లపైనే ధాన్యం తూకం..ఐకేపీ అధికారులు కూడా రోడ్లపైన దాన్యం కుప్పలను తూకం వేస్తున్నారు. గత సంవత్సరం మంతూర్ గ్రామంలో ధాన్యం కుప్పలు ఢీకొని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ మళ్లీ అదే రోడ్డుపై మంతూర్ నుంచి వెంకట్రావుపేట వరకు ఇరువైపులా ధాన్యం కుప్పలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అంటూ బైకర్లు, ఇతర వాహనదారులు, ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి



రోడ్లపై ఉన్న వరి, మొక్కజొన్న కల్లాలను తొలగించి ప్రమాదాలు జరగక ముందే తగు చర్యలు తీసుకోవాలని వాహనాదారులు ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు..రోడ్లపై పరిధాన్యం తొలగించాలి : రాయపోల్ ఎస్సై రఘుపతిప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్లపై వరి ధాన్యం వెంటనే తూకం వేసి తీసివేయాలని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి సూచించారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. ఎన్నో కుటుంబాలు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. వరి ధాన్యం కుప్పలతో వాహనదారులకు ఇబ్బందిగా ఉందని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై వరి ధాన్యం వేయరాదని.. అది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. రైతులు తొందరగా రోడ్లపై ఉన్న కల్లాలను తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రమాదాలు జరగక ముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని.. ప్రమాదాలు జరిగిన తర్వాత చేసేది ఏమీ ఉండదని. వారి కుటుంబాలు ఆగమవుతాయని ఎస్ఐ గుర్తు చేశారు.

# నాణ్యమైన విద్యుత్ అందిస్తాం : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




సత్యమేవ జయతే – భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం : లో ఓల్టేజి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం కొత్తగూడెం కలెక్టరేట్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్లకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షలో మాట్లాడారు. జూన్ 2న యువకుల కోసం కొత్త పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్య రాకుండా సకాలంలో మరమ్మతులు చేయడానికి అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామ సాహాయం రఘురామ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కలెక్టర్ జితేష్, సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు.

# మున్నేటి కేబుల్ బ్రిడ్జి బాధితులకు న్యాయం చేయాలి : సీపీఐ నేతలు

ఖమ్మం : మున్నేటిపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జితో పాటు ఖమ్మం-మహబూబాద్ రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేశ్ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగం నగర్, తాళ్లేసితండాలో పార్టీ జిల్లా బృందం పర్యటించింది. ఇందులో భాగంగా జరగనున్న ఇళ్ల తొలగింపు నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జలగం నగర్‌లో పేదలు 45 సంవత్సరాలుగా గూడు ఏర్పాటు చేసుకుని ఒక్కొక్క గదిలో రెండు, మూడు కుటుంబాల నివాసం ఉంటున్నాయన్నారు. వీరంతా అత్యంత నిరుపేదలని కేబుల్ బ్రిడ్జి ఏర్పాటుతో నిరాశ్రయులు అవుతున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదని, నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలన్నదే తమ సంకల్పం అన్నారు. అధికారులు ఎటువంటి ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా నిరాశ్రయులను చేయడం దారుణమన్నారు. అలాగే తాళ్లేసితండా వద్ద రోడ్డు వెడల్పులో భాగంగా ొలగిస్తున్న ఇళ్లను పరిశీలించారు. ప్రభుత్వం చెప్పినట్లుగా ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్క పేదవానికి అన్యాయం జరగకుండా చూడాలన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అర్వపల్లిలో రైతుల ధర్నా



సత్యమేవ జయతే – నల్లగొండ

నల్లగొండ : తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా అర్వపల్లిలో రైతులు శనివారం ధర్నా చేపట్టారు. రెండు నెలలుగా ఐకేపీ సెంటర్లలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు జనగామ-సూర్యాపేట జాతీయ రహదారిపై ధర్నా చేశారు. వీరికి సీపీఎం పార్టీ మద్దతు తెలిపింది. అర్వపల్లి మండలంలో ఇప్పటివరకు 40 శాతం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే ఒక బస్తాకు కేజీ ధాన్యాన్ని తీసేస్తున్నారని రైతులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యంతో పాటు, ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల ధర్నాతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వజ్జే శీను, సంపత్ కిరణ్, అశోక్, వెంకటయ్య, శ్రీనివాస్, లింగ మల్లమ్మ, పద్మ, వెంకన్న, చింటూ, మహేశ్ పాల్గొన్నారు.

# చింతబండ ప్రాథమిక పాఠశాలకు ప్రహారీ నిర్మించాలి



సత్యమేవ జయతే – సూర్యాపేట

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని చింతబండ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో సిబ్బంది, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పాఠశాల పట్టణానికి చివరన పంట పొలాల మధ్యలో ఉండడం వల్ల ప్రహరీ లేకపోవడంతో పాములు, తేళ్లు, విషపురుగులు తరగతి గదిల్లోకి ప్రవేశించే అవకాశం ఉంది. అంతేకాకుండా వానాకాలంలో పాఠశాల ఆవరణ మొత్తం బురదమయమై విద్యార్థులు, సిబ్బంది తరగతి గదుల్లోకి వెళ్లలేని పరిస్థితి.

ప్రహరీ లేక పాఠశాలకు రక్షణ లేకపోవడంతో రాత్రి సమయంలో పలువురు అసాంఘిక కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సమీపంలో, ఎంఆర్సీ భవనం వెనక ఉన్న ఈ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రక్షణ కల్పించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం కృషి : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే – రామంతాపూర్

రామంతాపూర్ : మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారు రాజిరెడ్డి బాటలో నడుస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీ నగర్‌లో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని.. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. తాను తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గంధం నాగేశ్వరరావు, సర్వ బాబు యాదవ్ పాలకూర శ్రీకాంత్ గౌడ్, ముత్యాల నరసింహ, సూరం శంకర్, సంపత్ రావు, గడ్డం రవికుమార్, మురళి గౌడ్, ధీటి మల్లయ్య, శ్రీనివాస్ యాదవ్ ,విజయ, బొబ్బల వెంకటరెడ్డి, వినోద్ ముదిరాజ్ , నరేష్ జంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి : ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

సత్యమేవ జయతే – చర్లపల్లి చర్లపల్లి : చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకుసంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి అరుణ్‌కుమార్ జైన్‌ను కోరారు. ఈ మేరకు ఆయన ఎంఎంటీఎస్ రైళ్లను పెంచడంతోపాటు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని అరుణ్‌కుమార్ జైన్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. మెట్రోరైలు చార్జీలు పెరిగిన నేపథ్యంలో నగరంలో పలు ప్రాంతాలను కలుపుతూ నడుస్తున్న రైళ్లను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్ఎఫ్‌సీ రైల్వే బ్రిడ్జ్‌ను విస్తరించడంతోపాటు మౌలాలి రైల్వే స్టేషన్‌ను ఆధునీకరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## చిట్టీ వ్యాపారి నిర్వాకం.. డబ్బులు కట్టలేదని ఇంటికి తాళం



సత్యమేవ జయతే - నర్సాపూర్
నర్సాపూర్ : చిట్టీ డబ్బులు కట్టలేదని ఓ చిట్టీ నిర్వాహకుడు ఇంటికి తాళం వేసిన సంఘటన నర్సాపూర్ మున్సిపల్ 10వ వార్డులో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నర్సాపూర్ మున్సిపల్ 10వ వార్డుకు చెందిన శ్రీనివాస్ అనే చిన్న వ్యాపారవేత్త చిట్టీ నిర్వాహకుడైన అంతారం అశోక్‌గౌడ్ వద్ద చిట్టీ వేయడం జరిగింది.

చిట్టీ డబ్బులు కట్టడం లేదని అంతారం అశోక్‌గౌడ్ శుక్రవారం శ్రీనివాస్ ఇంటి గేటుకు తాళం వేయడం జరిగింది. ఈ సంఘటనపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బుల కోసం కుటుంబాన్ని రోడ్డున పడేయడం మంచి పద్దతి కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

నర్సాపూర్ పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలలో చట్టవిరుద్దంగా చిట్టీల వ్యాపారాలు జోరుగా నడుస్తున్నాయని, వాటికి ఎలాంటి చట్టబద్దత లేదని.. వీటిపై అధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరారు.

## జవాన్ భూ సమస్యను పరిష్కరించండి.. సిద్దిపేట కలెక్టర్‌కు హరీశ్‌రావు ఫోన్



సత్యమేవ జయతే - సిద్దిపేట
సిద్దిపేట : దేశాన్ని కాపాడే జవాన్‌కు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అండగా నిలిచారు. దేశ సరిహద్దుల్లో పోరాడుతుంటే, సొంత ఊరిలో తన భూమి కబ్జా చేశారని జవాన్ రామస్వామి ఆవేదనపై హరీశ్‌రావు స్పందించారు. తనకు న్యాయం చేయాలంటూ సోషల్ మీడియాలో జవాన్ సెల్ఫీ వీడియో విడుదల చేయగా.. విషయం తెలుసుకొని హరీశ్‌రావు వెంటనే స్పందించారు. కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి జవాన్ సమస్యను పరిష్కరించి, తగు న్యాయం చేయాలని హరీశ్‌రావు సూచించారు.

- భారత జవాన్ భూమిని కబ్జా చేసిన వీఆర్వో సోదరుడు

నేను దేశ సరిహద్దుల్లో పోరాడుతుంటే, సొంత ఊరిలో నా భూమి కబ్జా చేశారని జవాన్ రామస్వామి వాపోయాడు. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదర్‌పల్లె గ్రామానికి చెందిన రామస్వామి అనే భారత సైనికుడి భూమిని వీఆర్వో సోదరుడు కబ్జా చేశాడని తెలిపాడు. ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా ఆర్డీవో, కలెక్టర్ పట్టించుకోలేదు. తన తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని, తన భూమి తనకు దక్కేలా చర్యలు తీసుకోవాలని జవాన్ రామస్వామి వేడుకున్నారు.

## కాలనీల డ్రైనేజీ నిర్మాణానికి సహకరించండి.. రైతులను కోరిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



సత్యమేవ జయతే - వనస్థలిపురం
వనస్థలిపురం : బీఎన్ రెడ్డి నగర్ డివిజన్‌లోని శివారు కాలనీల డ్రైనేజీ సమస్య పరిష్కారానికి నిర్మిస్తున్న ట్రంక్ లైన్ నిర్మాణానికి రైతులు సహకరించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కోరారు. అక్కడ జరుగుతున్న పనులను ఇటీవల రైతులు అడ్డుకోవడంతో ఆయన శనివారం రైతులను పిలిపించి తన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు.

కాగా బృందావన్ మెడోస్ కాలనీ అధ్యక్షుడు శశికాంత్ తమ లేఅవుట్‌పై దురుద్దేశంతో అధికారులకు ఫిర్యాదు చేస్తూ తమను ఇబ్బంది పెడుతున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే అన్ని సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. వేలాది మంది ప్రజలకు అవసరమైన డ్రైనేజీ ట్రంక్ లైన్‌కు అడ్డుపడొద్దని కోరారు. రైతుల తరఫున హాజరైన కుక్కల యాదిరెడ్డి, కుక్కల చంద్రారెడ్డిలకు సమస్యను వివరించి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కాలనీ సంక్షేమ సంఘాలు ట్రంక్ లైన్ పూర్తయ్యేవరకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద రెడ్డి, మనోజ్ కుమార్ గౌరీశెట్టి, శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డిగ్రీ ఫెయిలైన విద్యార్థులకు మరో అవకాశం

సత్యమేవ జయతే - ఆందోల్
ఆందోల్ : జోగిపేట నెహ్రూ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో 2016-17 నుంచి 2019-20 బ్యాచ్‌లో 1వ సెమిస్టర్ నుంచి 6వ సెమిస్టర్ వరకు పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు తిరిగి బ్యాక్‌లాగ్స్ పరీక్షలు రాసేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుమతినిచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ డా. రమేశ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ రమేశ్ డా. రమేశ్ సూచించారు. ఎలాంటి ఫైన్ లేకుండా మే 19 వరకు.. ఫైన్‌తో 29 వరకు పరీక్ష ఫీజులు చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి.. సకాలంలో ఫీజులు చెల్లించి పరీక్షలకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలన్నారు.

# ఐకియా హైదరాబాద్‌లో ది జెంబే సర్కిల్ వర్క్ షాప్





సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : ఐకియా తమ వద్ద షాపింగ్‌కి వచ్చే ప్రజలకు కొత్త అనుభవం, ప్రశాంతత, ఆనందోత్సాహం అందించడం కోసం ఆకర్షణీయమైన ది జెంబే సర్కిల్ వర్క్ షాప్ నిర్వహించింది. పశ్చిమ ఆఫ్రికాకు చెందిన ఈ కళ ఎంతో శక్తివంతమైన లయలతో సంగీత ప్రియులకు ప్రశాంతమైన వాతావరణాన్ని ఇస్తుంది. ఈ ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనే అన్ని వయస్సుల, నేపథ్యాల వారికి మరపురాని సంగీత అనుభూతిని అందిస్తుంది. సుమారు 50 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాయి కుమార్ నిర్వహించిన ది జెంబే సర్కిల్ వర్క్‌షాప్, హైదరాబాద్ సమాజానికి ఆఫ్రికన్ డ్రమ్మింగ్ యొక్క శక్తివంతమైన, సంతోషకరమైన సంప్రదాయాన్ని పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మీరు అనుభవజ్ఞుడైన పెర్కషనిస్ట్ అయినా లేదా ఇంతకు ముందెన్నడూ డ్రమ్‌ని తాకకపోయినా, ఈ ఇంటరాక్టివ్ సెషన్ మీ చేతులను కదిలిస్తుంది, ఉత్సాహాన్ని పెంచుతుంది. పాల్గొనేవారు ప్రాథమిక లయలు, చేతి మెళుకువలు, సమూహ సామరస్యంతో వాయించడం, సామూహిక సంగీతాన్ని రూపొందించడంలో ఆనందాన్ని కనుగొంటారు, ప్రతి ఒక్కరూ సరదాగా పాల్గొనగలరని భరోసా ఇస్తుంది. జెంబే సర్కిల్‌లో ప్రజలను ఒకచోట చేర్చే రిథమ్ శక్తిని మేము విశ్వసిస్తున్నాము. ఈ వర్క్‌షాప్ సంగీతం నేర్చుకోవడం, వ్యక్తీకరణ గురించి మాత్రమే కాదు మనసుకు, శరీరానికి ఆహ్లాదాన్ని అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుందని ది జెంబే సర్కిల్ ఫౌండర్ సాయి కుమార్ తెలిపారు.

# ముంపుపై ప్రణాళికేదీ..?

**ముంచుకొస్తున్న అకాల వర్షాలు**

**- నిర్లక్ష్యం వీడని జీహెచ్ఎంసీ**

**- ఈ ఏడాది ముందస్తుగా వర్షాలు**

**- వస్తాయన్న సూచనలు బేఖాతర్**

**- ప్రతిపాదనల దశలోనే కాలయాపన**

**- 25లోగా ఖరారు కావాల్సిన మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్**

**- టెండర్లకు ముందుకు రాని కాంట్రాక్టర్లు**

**- ఇంజినీరింగ్ విభాగంపై తీవ్ర విమర్శలు**



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : ఒకవైపు అకాల వర్షాలు..మరోవైపు ముంచుకొస్తున్న ముందస్తు వర్షాలు..అయినా జీహెచ్ఎంసీ నిర్లక్ష్యాన్ని వీడడం లేదు.. ముందస్తు ప్రణాళికలతో వరద ముంపు లేకుండా చూడాల్సిన అధికార యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తున్నది. ఇప్పటికే కొన్ని చోట్ల పడుతున్న అకాల వర్షాలతో మునిగిపోతున్న కాలనీలు, రహదారులపై ఏరులై పారుతున్న వరద నీరు..పొంగిపొర్లుతున్న నాలాలు.. వాస్తవంగా ఇప్పటి వరకు మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ ఖరారు కావాల్సి ఉంది.. ఈ నెల 25 లోగా సర్కిళ్ల వారీగా మాన్‌సూన్ యాక్షన్ బృందాలు వర్షాకాల విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేలా సిద్ధం కావాల్సి ఉంది. ఇటీవల కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన ఇంజినీరింగ్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నది.

- కార్యాచరణలో అదే నిర్లక్ష్యం..

వర్షాకాల విపత్తును ఎదుర్కొని ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధం కావాలి. ఐతే గతేడాది ఐఆర్టీ బృందాల ఏర్పాటులో తీవ్ర జాప్యం చేశారు. జూలై వరకు ఎమర్జెన్సీ బృందాలను సిద్ధం చేయలేదు..ప్రధానంగా ఈ పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు.. పెండింగ్ బకాయిలు రూ. 1400 కోట్లు చెల్లిస్తేనే టెండర్లలో పాల్గొంటామని తేల్చి చెప్పడంతో మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ టెండర్లు స్పందన లేకపోవడంతో జాప్యం జరిగింది. గత అనుభవాలతోనైనా అధికారులు ఈ ఏడాది ముందస్తుగా కార్యాచరణలో అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కాంట్రాక్టర్లు సైతం ఇప్పటి వరకు పెండింగ్ బకాయిల క్లియరెన్స్ చేయలేదని, జూన్ నాటికల్లా రూ.400 కోట్ల మేర బకాయిలు చెల్లిస్తారని చెప్పారే తప్ప ఆ దిశగా ప్రయత్నాలు జరగలేదని కాంట్రాక్టర్లు చెబుతున్నారు.

- మొక్కుబడిగా సమీక్షలు

మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్‌పై జీహెచ్ఎంసీ మొక్కుబడి సమీక్షలతో సరిపెడుతున్నది. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కమిషనర్ ఆర్.వి.కర్ణన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీ-సిల్టింగ్ పనుల పురోగతి, వాటర్ లాగిన్ పాయింట్లు, వర్షాలతో సంభవించే సంక్షోభ పరిస్థితుల పరిష్కారం పై పూర్తిస్థాయి నివేదిక రూపొందించాల్సింది కమిషనర్ పలు శాఖలకు దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ డీసీపీ జోయల్ , జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

- కొరవడిన ముందస్తు ప్రణాళిక..

ఈ నెల చివరి వారం నాటికల్లా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ అమలుకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాల్సిన అధికారులు ప్రతిపాదనలు రూపొందించడంలో తాత్సారం చేస్తున్నారు. ప్రతి ఏటా దాదాపు రూ.33 కోట్లతో మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి ఇందుకు సంబంధించి పనులకు టెండర్లు పిలవాల్సి ఉంటుంది. ఏరియాల వారీగా 140 బృందాలు, ప్రత్యేక వాహనాలు, స్టాటిక్ లేబర్స్, మినీ మొబైల్ మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు ఐఆర్టీ పనులకు ఇప్పటికే టెండర్లు పిలవాల్సిన అధికారులు జాప్యం చేస్తున్నారు. ఇటీవల కమిషనర్ మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ ఖరారు చేయాలని ఆదేశించిన ఇప్పటి వరకు పురోగతి లేకపోవడం ఇంజినీరింగ్ అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నది.

## డయాగ్నస్టిక్స్‌తో సత్వర వైద్యం

**ఫలించిన కేసీఆర్ దూరదృష్టి.. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అడుగులు**

**- పేదలకు వరంగా తెలంగాణ డయాగ్నస్టిక్స్**

**- 134 పరీక్షలను అందుబాటులోకి తెచ్చిన నాటి కేసీఆర్ సర్కార్**

**- గ్రేటర్ పరిధిలో 8000కు పైగా టెస్టులు**




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : అనారోగ్య సమస్యలతో బాధపడుతూ.. వేలకు వేలు పెట్టి పరీక్షలు చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్న రోగులకు తెలంగాణ డయాగ్నస్టిక్స్ వరంగా మారింది. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యంతో పాటు, పరీక్షలు కూడా అందించేందుకు 2018లోనే కేసీఆర్ సర్కార్ ముందడుగు వేసింది. నాటి కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా పేద ప్రజలకు ఉచితంగా రక్త, మూత్ర పరీక్షలు, థైరాయిడ్, లివర్, కిడ్నీ, హార్మోన్, క్యాన్సర్ స్క్రీనింగ్, ఈసీజీ, అల్ట్రాసౌండ్, మామోగ్రాం వంటి 134 రకాల పరీక్షలు నిర్వహిస్తుండటం గమనార్హం.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)పరిధిలో ఉన్న సుమారు 476 బస్తీ దవాఖానలు, యూపీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులకు వివిధ రకాల రోగాలతో వచ్చేవారినుంచి అవసరమైన పరీక్షల కోసం శాంపిల్స్ సేకరించి నారాయణగూడ ఐపీఎంలో ఉన్న తెలంగాణ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌కు పంపిస్తున్నారు. ఇందులో బయోకెమిస్ట్రీలో 56 పరీక్షలు, పాథాలజీలో 37, మైక్రోబయాలజీలో 41 రకాల పరీక్షలు నిర్వహిస్తుండటం గమనార్హం. ప్రతిరోజు 476 ఆసుపత్రుల నుంచి 8000కు పైగా శాంపిల్స్ వస్తుండగా, ఏడాదికి 13లక్షల మంది ఉచిత పరీక్షలు చేయించుకుంటున్నారు.నారాయణగూడకు చెందిన శ్రీనుకు రక్తకణాలు తగ్గడంతో దగ్గరలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( యూపీహెచ్‌సీ)లో చేరాడు. వెంటనే వైద్యులు రక్తపరీక్షల కోసం శాంపిల్స్ సేకరించి టెస్టుల కోసం నారాయణగూడ ఐపీఎంలో ఉన్న తెలంగాణ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌కు పంపించారు. అందులో రూపాయి ఖర్చు చేయకుండానే అవసరమైన పరీక్షలు నిర్వహించి రిపోర్టులు అందించారు.సనత్ నగర్‌లో ఉండే హసీనా థైరాయిడ్ సమస్యతో బాధపడుతోంది. ప్రైవేట్‌లో టెస్టులు చేయించుకునే స్థోమత లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సలహా మేరకు తెలంగాణ డైయాగ్నోస్టిక్స్‌లో టెస్టులు చేయించుకుంది. రూపాయి కట్టకుండానే 24 గంటల్లోపే రిపోర్టులు పొందింది.

బీఆర్ఎస్ పాలనలోనే ఉచితంగా ..

కేసీఆర్ దూరదృష్టి పేదలకు వరంగా మారింది. సామాన్యులు వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే జిల్లా ఆసుపత్రి లేదా అందుబాటులో ఉన్న ప్రైవేట్ డయాగ్నస్టిక్స్ కు వెళ్లేవారు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో పరీక్షలు నిర్వహించేందుకు పరికరాల కొరత కారణంగా తిరిగి చేతినుంచి డబ్బులు పెట్టి ప్రైవేట్‌లోనే చేయించుకునేవారు. బీఆర్ఎస్ పాలనలోనే ఉచితంగా పరీక్షలు సామాన్యుల చెంతకు చేరడం విశేషం.

## రామవరంలో మొహమ్మద్ ఇబ్రహీం సేవా కార్యక్రమాలు



సత్యమేవ జయతే - ఖమ్మం
ఖమ్మం : మానవ సేవే.. మాధవ సేవ అని నమ్మి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బూడిదిగడ్డకు చెందిన మొహమ్మద్ 'ఇబ్రహీం ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ'ని స్థాపించాడు. ఈ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నాడు. వేసవి నేపథ్యంలో రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రం అలాగే కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రిలో రోజుకు 50 కూల్ వాటర్ క్యాన్ల చొప్పున సుమారు రూ.3 వేలు వెచ్చిస్తూ పేషెంట్లకు, వారి సహాయకులకు చల్లని ప్యూరిఫైడ్ నీటిని అందిస్తున్నాడు. ఇందు కోసం నిర్వాహకులను ఏర్పాటు చేసి వారికి రూ.6 వేల చొప్పున జీతాన్ని కూడా అందజేస్తున్నాడు. అంతేకాకుండా ఎవరైనా చనిపోతే ఉచితంగా ఫ్రీజర్ బాక్స్‌తో పాటు, అంబులెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. అంబులెన్స్ లో పెట్రోలు, డ్రైవర్ బేటా చెల్లించి ఈ సేవలను ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు. తమ వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎవరైనా పేదలు వైద్య సాయం కోసం ఎదురుచూస్తున్నట్లైతే వారి వివరాలను గ్రూపులో తెలిపితే ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. సహాయం కావాలనుకునే వారు 9000578632 నంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి పైసా ఆశించకుండా ఉచితంగా సేవ చేస్తున్నట్టు ఇబ్రహీం తెలిపాడు.

# అక్కడ మనుషులు శిలలుగా మారిపోతారు...



భారతదేశంలో ఎన్నో దేవాలయాలు ఉన్నాయి. అనేక సంస్కృతులు, విశిష్టతలు వాటికి ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రత్యేక కథనాలు కూడా చెప్పుకుంటుంటారు. ఇలాంటి ఒక ప్రత్యేక ఆలయం రాజస్థాన్‌లో బర్మార్ జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాత్మ అనే ఊరిలో ఉంది. ఇక్కడో ఆలయాల సమూహం ఉంది. 'కిరాడు' ఆలయాలుగా ప్రసిద్ధి చెందాయి. వీటికే 'కిరాతకూప' అన్న భయంకరమైన పేరు కూడా ఉంది. సాయం సంధ్య వేళల్లో ఆ పరిసరాల్లో తిరగడానికే భయపడిపోతారు ప్రజలు. సాయంత్రం అయితే ఆ ప్రదేశం అంతా నిర్మానుష్యంగా మారిపోతుంది. అక్కడ ఉన్న ఐదు ఆలయాలలో ఒకటి వైష్ణవాలయం, మరో నాలుగు శైవ క్షేత్రాలు నాలుగు గుళ్లలో సోమేశ్వరాలయం ప్రధానమైనది. ఈ ఆలయాలు అపురూప శిల్ప సౌందర్యంతో కనువిందు చేస్తాయి. అందుకే కిరాడు రాజస్థాన్ ఖజరహోగా పేరుగాంచింది. క్రీస్తుశకం పదకొండో శతాబ్దంలో చాళుక్య రాజులు వీటిని నిర్మించారని చెబుతారు. దాదాపు వందేళ్ల వరకు వీటి వైభవం కొనసాగింది. అలాంటి 'కిరాడు' పేరు చెబితే అక్కడి జనాలు హడలిపోతారు. అక్కడి వచ్చే పర్యటకుల వలన స్థానికులకు ఉపాధి బాగానే ఉంటుంది. కొంత మంది గైడ్‌లుగా వ్యవహరిస్తారు.

కొంత మంది టీలు, భోజనాలు అమ్ముకుని బ్రతుకుతారు. అయితే అసుర సంధ్య వేళ కాగానే ఎవరూ తోడు రమ్మన్నా రారు. పైగా హెచ్చరిస్తారు కూడా. రాత్రి గడిచే కొద్దీ వాతావరణం మారిపోతుంటుంది. కిరాడు ఆలయం ప్రాంతమంతా కిరాతకంగా కనిపిస్తుంది. ఆలయ ప్రాంగణంలో వింత వింత శబ్దాలు మొదలవుతాయి. ఏడుపులు, పెడబొబ్బలు వినిపిస్తాయి.

అయినా మొండిగా రాత్రంతా అక్కడే ఉంటే. తెల్లారే సరికల్లా వారు శిలగా మారిపోతారు. ఇది నిజమో అబద్ధమో తెలియదు. ఎందుకంటే అక్కడ రాత్రి ఎవరూ ఉండరు. ఉన్నవారు తెల్లవారాక ఎక్కడున్నారో ఎవరికీ తెలియదు. మొండిగా రేయంతా అక్కడుండే వారు రాయిగా మారిపోతారని మాత్రం గట్టి నమ్మకం. కొంత మంది పరిశోధకులు వీరి మాటను పట్టించుకోకుండా రాత్రి ఆలయంలో ఉండటానికి ప్రయత్నించారు. అర్ధరాత్రి దాటాక అక్కడ వచ్చే శబ్దాలు విని బెంబేలెత్తిపోయారు. వెంటనే పలాయనం చిత్తగించారు.

ఆలయంలో మనుషులు శిలలుగా మారడం వెనుక స్థానికంగా ఒక కథ ప్రచారంలో ఉంది. సుమారు ఎనిమిది వందల సంవత్సరాల కిందట ఒక ఆధ్యాత్మిక గురువు తన శిష్యులతో కలిసి దేశ సంచారంలో భాగంగా హాత్మ గ్రామానికి వచ్చాడు. అక్కడి కిరాడు ఆలయంలో వాళ్లు కొన్నాళ్లు ఉన్నారు. గురువు శిష్య బృందాన్ని అక్కడే ఉండమని చెప్పి తీర్థ సందర్శనకు వెళ్లాడు. ఆ గురువు మళ్లీ కిరాడు ఆలయాలకు వచ్చే సరికి శిష్యులంతా అనారోగ్యంతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ కనిపించారు.

మాకు అనారోగ్యం కలిగినా గ్రామస్తులు ఎవరూ పట్టించుకోలేదని గురువుకు ఫిర్యాదు చేశారు శిష్యులు. సాటి మనిషి ప్రాణం మీదకు వస్తే పట్టించుకోకుండా పాశానంలా వ్యవహరిస్తారా అంటూ హాత్మ వాసులపై ఆ గురువు మండిపడ్డాడు. రాత్రి దాటాక ఈ ఆలయంలోకి ఎవరు ప్రవేశించినా వారు పాశానులైపోతారని శపించాడు.

గ్రామస్తుల్లో ఒక మహిళ మాత్రం ఆ శిష్యులకు కొంత సేవ చేసిందట. ఆమెకు మాత్రం శాపం నుంచి విముక్తి ప్రకటించాడు గురువు. వెనక్కి తిరిగి చూడకుండా ఆలయ గ్రామం వదిలి వెళ్లిపోవాలని ఆజ్ఞాపించాడు. ఆ మాటతో గుడిలో నుంచి బయల్దేరిన ఆ మహిళ కొంత దూరం వెళ్లాక అత్యుత్సాహంతో వెనక్కి తిరిగి చూసిందట, అంతే అక్కడే శిలగా మారిపోయిందట. ఇప్పటికీ ఆమె విగ్రహం హాత్మ గ్రామశివారులో కనిపిస్తుంది.

## ఎంతకీ పెళ్లి కావడంలేదా?

# అక్కడికెళ్తే ఖాయం...



మహావిష్ణువు యొక్క 108 దివ్యదేశాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన నిత్య కళ్యాణ పెరుమాళ్ దేవాలయం తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురం జిల్లాలో తిరువిడంద్రై ప్రాంతంలో ఉంది. ఇందులో మహా విష్ణువు నిత్య కళ్యాణ పెరుమాల్‌గా, లక్ష్మీదేవి కోమలవల్లిగా పూజలందుకుంటున్నారు. ఈ దేవాలయాన్ని ఎక్కువగా పెళ్లి కోసం ఎదురుచూస్తున్న యువతీయువకులు సందర్శిస్తుంటారు. ఈ దేవాలయానికి 1000 ఏళ్ల చరిత్ర ఉంది. ఇక్కడ కళ్యాణ పూజ చేసిన అనతికాలంలోనే తప్పకుండా వివాహం నిశ్చయమవుతుందని ప్రగాఢ విశ్వాసం ఉంది. స్థల పురాణం ప్రకారం.. త్రేతా యుగంలో మేఘనాథుడి కుమారుడు బాలి తన రాజ్యాన్ని న్యాయంగా పాలిస్తూ ఉన్నప్పుడు, మాలి, మాల్యవన్, సుమాలి అనే రాక్షసులు దేవతలపై యుద్ధం చేయడంలో సహాయం కోరి అతని వద్దకు రాగా, సహాయాన్ని నిరాకరిస్తాడు. దీంతో రాక్షసులు ఓడిపోతారు. మళ్లీ యుద్ధం చేయడం కోసం రాక్షసులు బాలిని సహాయం అడగగా ఈసారి సహాయం చేయడానికి ఒప్పుకుని యుద్ధంలో రాక్షసులను గెలిపిస్తాడు, కానీ బ్రహ్మహత్యా దోషాన్ని మూటగట్టుకుంటాడు. ఆ దోష నివారణకై బాలి ఇక్కడికి వచ్చి తపస్సు చేయగా, మహా విష్ణువు మెచ్చి వరాహ రూపంలో దర్శనమిస్తాడు. మహర్షి కుని, తన కుమార్తెతో సహా స్వర్గానికి చేరుకోవాలనే కోరికతో నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ కునికి మాత్రమే స్వర్గలోక ప్రవేశం లభిస్తుంది, ఆమె కుమార్తె వెళ్లలేకపోతుంది. నారద మహర్షి ఆ యువతి దగ్గరికి వచ్చి నీకు ఇంకా పెళ్లి కానందున ఇలా జరిగిందని చెప్పగా, తనను వివాహమాడమని వేరే మునులను కోరుతుంది. ఒక కలవ మహర్షిని పెళ్లాడి, 360 మంది ఆడపిల్లలకు జన్మనిస్తుంది. తన కుమార్తెలను వివాహమాడమని ప్రార్థిస్తూ కలవ మహర్షి నారాయణుడి కోసం తపస్సు చేస్తాడు. కానీ నారాయణుడు ప్రత్యక్షం కాడు. ఒకరోజు దివ్యదేశ యాత్ర చేస్తున్నాని చెప్పి వారి వద్దకు ఒక యువకుడు వస్తాడు. అతను నారాయణుడంత అందంగా కనిపించడంతో ముగ్ధుడైన కలవ మహర్షి తన కుమార్తెలను పెళ్లి చేసుకోమని కోరతాడు. ఆ యువకుడు అంగీకరించి రోజుకు ఒకరిని చొప్పున 360 రోజుల పాటు 360 మందిని పెళ్లి చేసుకుంటాడు. చివరి రోజున, తాను మరెవరో కాదు వరాహ రూపంలో ఉన్న నారాయణుడని నిజం చెప్పి, 360 మంది భార్యలను కలిపి ఒక స్త్రీమూర్తిగా చేసి తన ఎడమ తొడపై కూర్చోబెట్టుకుంటాడు. ఏడాదిలో అన్నిరోజులు వివాహం జరిగినందున ఈయనకు నిత్య కళ్యాణ పెరుమాళ్ అనే పేరు వచ్చింది. పెళ్లి విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్న యువతులు ఇక్కడ కొలువై ఉన్న కోమలవల్లి అమ్మవారిని దర్శించుకుని, ప్రార్థిస్తే వెంటనే వివాహం నిశ్చయమవుతుందనే నమ్మకం ఇక్కడి ప్రజలలో ఎక్కువగా ఉండటంతో ఎప్పుడూ ఈ దేవాలయం యువతులతో కళకళలాడుతుంటుంది. ఈ దేవాలయం ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటుంది. చెన్నై నుండి ఈసిఆర్, మహాబలిపురం వెళ్లే బస్సులన్నీ తిరువిడంద్రై మీదుగా వెళ్తాయి.



# ఆంధ్రాలో మరో ఊటి.. ఎక్కడ?

ప్రకృతి అందాల మధ్య అందమైన జలపాతం తలకోన. శేషాచలం అటవీ ప్రాంతంలో వున్న ఈ జలపాతం సంవత్సరం తరబడి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తూనే ఉంటుంది. ఎత్తైన కొండల నుంచి ఎగసిపడుతున్న ఈ జలపాతం అందాలు ప్రకృతికాంతకు మరింత సొబగులు అద్దుతున్నాయి. ఓ వైపు ఆకాశం అంచున వున్న కొండలను తాకుతున్న మేఘాలు, మరోవైపు చిరు జల్లల మధ్య జలపాతాన్ని సందర్శించడం ఓ అద్భుతమైన అనుభవం.దచిత్తూరు జిల్లా శేషాచలం అడవుల్లో వున్న తలకోన జలపాతం ప్రత్యేకత మరే జలపాతానికి లేదు. బాకారాపేట నుంచి 25 కిలోమీటర్లు లోపలికి వెళితే మనకు దట్టమైన అడవుల మధ్య కనిపిస్తుంది తలకోన జలపాతం. జలపాతం కంటే ముందు మనకు దర్శనమిస్తాడు సిద్దేశ్వర స్వామి. పురాతన ఈదేవాలయంలో స్వామి వారిని దర్శంచి మనం జలపాతం వద్దకు వెళ్ళచ్చు. జలపాతం సమీపం లోని అర కిలోమీటర్ వరకు రహదారి వున్నప్పటికి నడిచే వెళితే వచ్చే అనుభూతి మరింత ప్రత్యేకం.

ఎత్తైనా కొండల మధ్య నడుస్తు వెళుతుంటే మేఘాలు మనకు తాకినట్లు కనిపిస్తాయి. అక్కడక్కడ చిన్న చిన్న వాగులు దాటుతు వెళ్ళడం మరింత ప్రత్యేకం. జలపాతానికి దగ్గరలోను మనకు లోయ పక్కన మార్గం కనిపిస్తుంది. నడిచి వెళ్ళాల్సిన దారి. ఇక్కడ నుంచి మనం జలపాతం వద్దకు వెళుతుంటే మనకు లోయలోంచి హొరున నీరు ప్రవహిస్తున్నశబ్ధం చెవులకు ఇంపుగా వుంటుంది. అటు వెళుతున్నప్పుడు అందమైన చెట్లతో పాటు మనలను ఇబ్బంది పెట్టే కోతులు కూడా వుంటాయి. అంతేకాకుండా వందల అడుగుల ఎత్తైన చెట్లు కనిపిస్తాయి. వీటన్నింటి మధ్య మనం జలపాతం వద్దకు చేరితే అద్భుతమైన అందాలు కనువిందు చేస్తాయి. జలపాతం మొదటి ప్రాంతం దాటి రెండవ ప్రాంతం వద్దకు వెళ్ళడం కొంచెము ప్రమాదకరంగా వున్నప్పటికి అక్కడికివెళితే మరింత అనుభూతిని ఇస్తుంది. జలపాతం వంద అడుగుల ప్రవాహం అక్కడ వుంటుంది. ఇక్కడ జలపాతం దూకుడు ఎక్కువగా వుంటుంది. అయినప్పటికి సాహస వంతులైన యువకులు మాత్రం అక్కడి చేరు జలపాతం దూకుడు కంటే తామే బలమైన వారమంటుం టారు. తలకోనలో తెలుగు, తమిళ చిత్రాల షూటింగ్స్ జరుగుతుంటాయి.అప్పట్లో ప్రముఖ తమిళ డైరక్టర్లు తమ సినిమాలను ఈనెల కోనలో చేసారు. ప్రస్తుతం తమిళ చిత్రాల షూటింగ్స్ ఇక్కడ రెగ్యులర్‌గా జరుగుతుంటాయి. తలకోన అందాలను చూడటానికి ప్రతిరోజు వందల సంఖ్యలో వస్తుంటారు. అయితే శని,అది,సోమ వారాలలో అయితే ఇది వేలకు చేరుకుంటుంది.

# ప్రపంచంలో ఇంత అందమైన నది మరొకటి లేదు..



దక్షిణ అమెరికా ఖండంలోని కొలంబియా దేశంలో ఉన్న ఈ నదిని ఖనిజాల గని అని పిలుస్తారు. ఈ నది రంగును చూసి పర్యాటకులు మంత్రముగ్ధులు అవుతుంటారు. ఆ ప్రాంతంలో మకరేనియా క్లేవిగెరా అనే నీటి మొక్కలు ఎక్కువగా పెరుగుతాయి. వీటి వల్లే ఆ నది రంగు అలా ఉంటుందని స్థానికంగా ఉండే టూరిస్ట్ గైడ్ ఒకరు అంటున్నారు. వివిధ రంగుల్లో పర్యాటకులకు కనువిందు చేస్తున్న ఈ నది పేరు 'కనో క్రిస్టాలీస్'. 'రెయిన్‌బో రివర్' అని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతానికి లక్షల ఏళ్ల చరిత్ర ఉంది. దీనినే 'షీల్డ్ ఆఫ్ గయానా'గా అభివర్ణిస్తారు.

ఈ నది రంగు గురించి అనేక వాదనలు ఉన్నాయి. రాళ్లలో ఖనిజాలు ఉండడం వల్ల ఆ రంగు వచ్చిందని కొందరు అంటారు. అంతేకాకుండా ఖనిజాలతో పాటు రాళ్లు కూడా ఎక్కువగా ఉండడం వల్ల ఇక్కడ మొక్కలు ఎక్కువ ఎత్తు పెరగలేవని చెబుతున్నారు. ఈ మొక్కలు ఏడాదికి కేవలం ఒక సెంటీమీటర్ మాత్రమే పెరుగుతాయి. భూమిలోని ఖనిజాలకు అనుగుణంగా ఈ పూల రంగు ఉంటుంది. అమెజాన్ అడవి, ఆండియన్ పర్వత శ్రేణులు, ఒరినోకియా మైదాన ప్రాంతం ఇక్కడే కలిసి ఉన్నాయి.

నీటి మొక్కలు పెరిగే ఈ ప్రాంతంలో వేర్వేరు జోన్‌లు ఉన్నాయి. గతంలో ఈ నదిని ప్రమాదకరమైన ప్రాంతంగా భావించేవారు. ప్రస్తుతానికి మాత్రం దీనిని మరింత అభివృద్ధి చేసి, గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే బాగుంటుందని పర్యాటకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఎడిటోరియల్

# 'కారు' కోసం ఆ ముగ్గురి పోరు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బహుశా 2016లో భారత రాష్ట్ర సమితి నాయకురాలు కల్వకుంట్ల కవిత ఒక తెలుగు న్యూస్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేసీఆర్ రాజకీయ వారసుడు ఎవరని అడిగితే ఇంకెవరు రామన్నే అని చెప్పారు. దాదాపు పదేళ్లు గడిచిపోయిన తర్వాత ఇప్పుడు ఆ పరిస్థితి తారుమారు అయినట్టు కనిపిస్తున్నది. తన కుమారుడి డిగ్రీ పట్టా ప్రదానోత్సవంలో పాల్గొనేందుకు కవిత అమెరికా విమానం ఎక్కుతున్న సమయంలో తెలంగాణ రాజధానిలో పెద్దయెత్తున చర్చ జరుగుతున్నది.. కవిత కొత్త పార్టీ పెడతారా, తండ్రిని ధిక్కరించి టిఆర్ఎస్ నుంచి బయటకు వస్తారా అని. పదేళ్ల కాలంలో ఎందుకు ఇంత మార్పు వచ్చింది? గత మాసంలో భారత రాష్ట్ర సమితి రజతోత్సవం సందర్భంగా ఆ పార్టీ కార్యాధ్యక్షుడు కేటీఆర్ పలు టీవీ చానళ్ళకు ఇచ్చిన ఇంటర్వ్యూలలో 'తెలంగాణ రాష్ట్రం సాధిస్తే చాలు ఇంకేమీ అవసరం లేదు అనుకున్నాను, మంత్రి పదవి కూడా ఆశించలేదు, నేను అమితంగా వ్యతిరేకించే కాంగ్రెస్ లో గనుక ఆనాడు మా నాయన టిఆర్ఎస్ ను విలీనం చేసి ఉంటే రాజకీయాల్లో కూడా ఉండేవాడిని కాను. ఆ మాట సోనియాగాంధీకి కృతజ్ఞతలు చెప్పడంకోసం ఆమె నివాసంలోకి వెళుతుండగానే హరీశ్ రావుకు, నా భార్యకు స్పష్టంగా చెప్పాను' అన్న కేటీ రామారావు ఇప్పుడు ఎందుకు కేసీఆర్ ఏకైక వారసుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని చర్చ జరుగుతున్నది.అధికారంలో ఉన్నప్పుడే భారత రాష్ట్ర సమితిలో కెసిఆర్ వారసత్వంకోసం మూడు స్తంభాలాట మొదలయింది. కేటీ రామారావు, హరీశ్ రావు, కవిత మధ్య పోరపొచ్చాలకు సం బంధించిన వార్తలు మీడియాకు మృష్టాన్న భోజనం అయిన విషయం తెలిసిందే. అయితే దాదాపు అన్ని సందర్భాల్లో ముగ్గురూ 'కేసీఆరే మా నాయకుడు, మేమంతా ఆయన విధేయులం' అని చెబుతూ వచ్చినా తాజా పరిస్థితి మాత్రం ఆ ముగ్గురి అంతరంగాలను ఆవిష్కరిస్తున్నట్టే కనిపిస్తున్నది.నిన్న మొన్నటిదాకా 'కేసీఆర్ నాయకుడు.. ఆయన నేతృత్వంలోనే నేను ఒక సైనికుడిగా పని చేస్తాను' అని చెబుతూ వచ్చిన మాజీ మంత్రి, పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరున్న సీనియర్ నాయకుడు హరీశ్ రావు హఠాత్తుగా కేటీ రామారావుకు నాయకత్వం అప్పగించినాసరే, కెసిఆర్ ఆదేశాలమేరకు ఆయన కింద కూడా పనిచేయడానికి తాను సిద్ధమని చెప్పడం పెద్ద చర్చకు దారి తీసింది.


పార్టీకి విధేయుడు, మరీ ముఖ్యంగా నాయకుడిపట్ల అపారమైన భక్తిప్రపత్తులు కలిగిన హరీశ్ రావు ఎందుకు స్వరం మార్చినట్టు? దీని వెనుక మతలబు ఏమిటి? అని చర్చ జోరందుకున్న సమయంలో కేటీ రామారావు స్వయంగా హరీశ్ రావు ఇంటికి వెళ్లి దాదాపు మూడు గంటలపాటు సమాలోచనలు జరపడం మరింత చర్చనీయాంశం అయింది. వారి మధ్య జరిగిన సంభాషణ ఏమిటన్నది ఊహకు అందని విషయం ఏమీ కాదు.కేసీఆర్ వారసుడిగా ఆయన కుమారుడే ఉంటాడు అనడానికి, అధినాయకుడు కూడా అదే కోరుకుంటాడు అనడానికి నిదర్శనంగా ఇప్పటికే కొన్ని సంఘటనలు జరిగాయి. 2018 ఎన్నికల తర్వాత కేసీఆర్ త్వరలో కేటీఆర్ ని ముఖ్యమంత్రిగా ప్రకటించబోతున్నారనే వార్తను పార్టీలోని రెండవ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ప్రజల స్పందనకోసం ప్రచారంలోకి తెచ్చారు. దానికి సరైన స్పందన రాకపోగా కొంత వ్యతిరేకత ఉందని గ్రహించిన కేసీఆర్ మళ్ళీ తానే దాన్ని సరిదిద్దుకుంటూ 'నేను ఉన్నంతకాలం నేనే ముఖ్యమంత్రిని, నేనే నాయకుడిని' అని చెప్పుకున్నారు. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక గత మాసంలో రజతోత్సవ వేడుకల సందర్భంగా కూడా కేటీ రామారావే పార్టీ తదుపరి నేత అనే సంకేతాలు వెళ్లేట్టుగా సంఘటనలు జరిగాయి. తొలుత హరీశ్ రావుకి ఉత్సవాల నేతృత్వ బాధ్యతలు అప్పగించిన కేసీఆర్ మధ్యలో మనసు మార్చుకుని ఆ బాధ్యతను పూర్తిగా కేటీ రామారావు అప్పగించినట్టుగా బయటకు కనిపించే విధంగా పరిణామాలు మారుతూ వచ్చాయి. రజతోత్సవ వేడుకల వేదిక మీద కూడా కెసిఆర్ తన కుమార్తె కవితకుగానీ, హరీశ్ రావుకుగానీ ప్రాధాన్యత లేకుండా చేయడం చర్చనీయాంశం అయింది.అయినా కెసిఆర్ ఇంకా క్రియాశీలక రాజకీయాల్లో ఉండగానే ఎందుకని వారసత్వ చర్చ వస్తున్నది? ఇటీవల ఆయన కొడుకు, కూతురు ఇద్దరూ రాజకీయ సంబంధమైన కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు వారి మద్దతుదారులు 'సీఎం సీఎం' అంటూ నినదించినా అగ్రనాయకుడు ఉండగా అలా కోరుకోవడం సరైనది కాదని నివారించినట్టుగా కనిపించదు. మొన్నటికి మొన్న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజపురం శివారులో నాంచారమ్మ కల్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు జరిపిన కవిత అక్కడ నాంచారమ్మ అమ్మవారి వేషధారణలో వచ్చిన బాలికలతో సోది చెప్పించుకున్నారు. 'భవిష్యత్తులో మీరే తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతార'ని చిన్నారులు అనడంతో ఆ మాటలను కవిత చిరునవ్వుతో ఆలకించారు కానీ వారించే ప్రయత్నం ఏమి చేయలేదు. ఇటీవలి కాలంలో కవిత హాజరవుతున్న పలు సభల్లో ఆమెను ఉద్దేశించి గుంపులో నుండి 'సీఎం సీఎం' అనే నినాదాలు వినిపించినా ఆమె ఆక్షేపించలేదు. ఇదే పరిస్థితి కేటీ రామారావు సభల్లో కూడా కనిపిస్తుంది. పోరాడి రాష్ట్రం సాధించిన నాయకుడు ఇంకా ఆరోగ్యంగా ఉండగా, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండగా ఈ నినాదాలు ఏమిటని గట్టిగా మందలించింది లేదు.ఇక్కడ ఒక పోలిక తీసుకురావచ్చు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత ఎన్నో ఏళ్లకు తాను ఆయన వారసురాలిని అంటూ, ముఖ్యమంత్రిని అవుతానంటూ ఆయన కూతురు షర్మిల బయలుదేరారు. తన సోదరుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆనాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనకు రాజకీయంగా, ఆర్థికంగా కూడా ఇవ్వవలసినంత భాగస్వామ్యం ఇవ్వనందుకు ఆమె అలిగి బయటకు వచ్చి రాజకీయాలు చేసే ప్రయత్నం చేశారు. సొంత పార్టీ పెట్టి ఘోరంగా విఫలమై, కాంగ్రెస్ పార్టీ లో చేరి ఆంధ్రప్రదేశ్ లో ఆ పార్టీ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నారు. అక్కడ ఇవన్నీ వైయస్సార్ మరణానంతరం జరిగా యి. ఇక్కడ కేసీఆర్ క్రియాశీలకంగా ఉన్న కాలంలోనే కవిత తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారంటే సహజంగానే చర్చ జరుగుతుంది. రామన్నే కేసీఆర్ వారసుడు అన్న దగ్గరనుండి రాజకీయ వారసత్వంలో వాటా కోరుకునే వరకు లేదా వారసురాలిని కావాలని కోరుకునేవరకు కవితలో వచ్చిన మార్పు ల వెనక కారణాలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ సమయం లో కేసీఆర్ సంతానమిద్దరూ హరీశ్ రావు తర్వాతనే రాజకీయరంగ ప్రవేశం చేశారు. ఉద్యమ సమయంలో తెలంగాణ జాగృతి పేరిట పార్టీ కార్యక్రమాలకు ఆమె కొంత ఊపునిచ్చిన మాట వాస్తవం. అందుకు ప్రతిఫలంగా నిజామాబాద్ నుంచి లోకసభ సభ్యురాలుగాఎన్నికై రెండవ పర్యాయం స్వయంకృతాపరాధంవల్ల ఓడిపోయారు.

# అడ్డగోలు ఫీజులకు అడ్డుకట్ట



పిల్లలు చదువుల్లో రాణించాలని, ఉన్నత స్థాయిలో వారి భవిష్యత్తు ఉండాలని తల్లిదండ్రులు కలలు కంటుంటారు. వారి చదువుల కోసం తమకు అంతటి ఆర్థిక స్తోమత లేకపోయినా, అవసరమైన ఖర్చులు తగ్గించుకుని లేదా అప్పులు చేసి, ఆస్తులు అమ్మి త్యాగం చేస్తుంటారు.అయితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలనే ఆశ్రయించడం జరుగుతోంది. కానీ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ రానురాను మితిమీరిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యపై ఇటీవల ఢిల్లీలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన బాట పట్టడం చివరకు ఫలించింది. ఈ అత్యధిక ఫీజుల జులుంకు అడ్డుకట్ట వేయడానికి ఢిల్లీ ప్రభుత్వం ఫీజుల స్థిరీకరణ, నియంత్రణ బిల్లు 2025 ముసాయిదా బిల్లును అమలు లోకి తీసుకురావడం సాహసోపేత నిర్ణయం అని చెప్పవచ్చు.దీనివల్ల ఢిల్లీలోని 1677 పాఠశాలలు, ఎయిడెడ్, నాన్ ఎయిడెడ్ లేదా ప్రయివేట్ అయినా ఫీజులకు సంబంధించిన పూర్తి మార్గదర్శకత్వం, విధానాన్ని నిర్ణయించడానికి వీలవుతుంది. ఈ నిబంధనలు అమలు చేయడానికి మూడు కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల ఆధారంగా మూడు సంవత్సరాల పాటు ఫీజులను ఈ ప్యానెళ్లు నిర్ణయిస్తాయి. ఫీజుల నిర్ణయంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాత్ర వహిస్తారు. ఢిల్లీలో ప్రైవేట్ స్కూళ్లు ఫీజులు గత మూడేళ్లలో 50 నుంచి 80 శాతం పెరిగాయి. ఢిల్లీలో సగానికి సగం స్కూళ్లన్నీ ప్రైవేట్‌వే. జాతీయ స్థాయిలో ఈ సంఖ్య మూడోవంతుగా ఉంది. ప్రభుత్వ స్కూళ్లలో చదువులకు కనీస వసతులు లేకపోవడంతో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్లను ఆశ్రయించవలసి వస్తోంది. దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లేకపోవడం కూడా లోటు అవుతోంది. ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థుల అడ్మిషన్లు పరిశీలిస్తే రానురాను పెరుగుతున్నాయి.2010లో 20 శాతం అడ్మిషన్ల నుంచి 2023లో 46% వరకు పెరగడం గమనార్హం. డిమాండ్‌కు తగ్గట్టు స్కూళ్ల చదువుల్లో నాణ్యత ఉండడం లేదు. చదువుల వ్యాపారంలో బోధన ఎంత నాసిరకంగా ఉన్నా లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో చదువులు అత్యంత ఖరీదుగా మారుతున్నాయి. జవాబుదారీతనం లోపిస్తోంది. ఆశావహులైన మధ్య తరగతి వర్గాలు తక్కువ నాణ్యత కలిగిన చదువులకు ఎక్కువగా ఖర్చు పెట్టవలసి వస్తోంది. ఫీజులను భరించే స్తోమత లేక విద్యార్థుల తల్లిదండ్రులు నిస్సహాయంగా దిక్కులు చూస్తున్నారు. ఈ పరిస్థితిపై ఢిల్లీలోని ప్రైవేట్ స్కూళ్ల వ్యవహారంపై పరిశీలనకు ఏర్పాటైన జడ్జీ నేతృత్వ కమిటీ ఢిల్లీలో 449 ప్రైవేట్ స్కూళ్లు అత్యధిక ఫీజులను గుంజుతున్నాయని గుర్తించింది. అయితే దీనికి అడ్డుకట్ట వేయడంలో విఫలమవుతున్నారు. ప్రభుత్వ విధానపరమైన లోపాలే దీనికి కారణం.బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు గత మూడేళ్లుగా 50 నుంచి 80 శాతం పెరిగాయని సర్వేలో తేలింది. దేశంలోని 309 జిల్లాలకు సంబంధించి 31,000 మంది విద్యార్థుల తల్లిదండ్రులను సర్వే చేయగా, 93 శాతం మంది తల్లిదండ్రులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ఫీజులను నియంత్రించలేక పోతున్నాయని నిందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ఫీజుల భారం పై మార్చి, ఏప్రిల్ నెలల్లో 100 ఫిర్యాదులు అందాయని లోకల్ సర్కిల్స్ సంస్థాపకుడు సచిన్ టపారియా చెప్పారు. 8 శాతం మంది తమ పిల్లల స్కూలు ఫీజులు 80 శాతం వరకు పెరిగాయని చెప్పగా, 36% మంది 50 నుంచి 80% వరకు పెరిగాయని ఉదహరించారు. మరో 8 శాతం మంది 30 శాతం నుంచి 50% వరకు పెరిగాయని తెలిపారు. మొత్తం మీద 44% మంది తమ పిల్లల ఫీజులు గత మూడేళ్లలో 50% నుంచి 80% వరకు పెరిగాయని వివరించారు.46 శాతం మంది ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలతో చర్చించినా ప్రయోజనం కనిపించలేదన్నారు. 47 శాతం మంది తమ రాష్ట్రాలు ఈ సమస్యను అసలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మొత్తం మీద 93% మంది రాష్ట్ర ప్రభుత్వాలు స్కూళ్ల ఫీజులను అదుపు చేయలేకపోతున్నాయని ఆరోపించారు. ప్రైవేట్ స్కూళ్లు ముఖ్యంగా అంతర్జాతీయ ప్రమాణాల విద్యా విధానాన్ని ఏవైతే అందిస్తాయో ఆయా స్కూళ్లు అత్యధిక ఫీజులను గుంజుతున్నాయి. ధనిక వర్గాలు ఈ భారాన్ని తేలికగా భరించగలుగుతున్నారు. మధ్యతరగతి, సామాన్య వర్గాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పిల్లల చదువులకోసం అత్యవసరమైన ఖర్చులను తగ్గించుకోవడం లేదా అప్పు చేయడమో చేస్తున్నారు.ఈ నేపథ్యంలో భరించగలిగే ఫీజులతో నాణ్యమైన విద్య పిల్లలకు అందేలా సహకరించాల్సిన అవసరం ఉంది. మౌలిక సౌకర్యాలు కూడా కల్పించవలసి ఉంది. ఈ ఫీజుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వ ఉత్తర్వులేవీ జారీ కాలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో విద్యా విభాగం జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. విద్యామంత్రిత్వశాఖకు చెందిన యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యుడిఐఎస్ఇం) నివేదిక ప్రకారం దేశంలో 202324లో స్కూళ్లలో విద్యార్థుల నమోదు 24.8 కోట్లకు తగ్గిందని తేలింది. అంతకుముందటి సంవత్సరాలతో పోలిస్తే కోటి మంది స్కూళ్లకు వెళ్లడం లేదని తెలిసింది. ఇది 201819 తో పోలిస్తే 26.02 కోట్ల నుంచి 6% తగ్గినట్టు చెప్పవచ్చు. ఈ విధంగా నమోదు తగ్గిపోవడం ప్రస్తుత విద్యావిధానాల సమర్థ తపై ఆందోళన కలిగిస్తోంది. తగిన లక్ష్యాలను అమలు చేయడం తప్పనిసరి.

# ఆలయాలపై కులాధిపత్యం ఇంకెన్నాళ్లు?



%'దేవుని ముందు అందరూ మనుషులే. అందరూ సమానులే. కుల ప్రాతిపదికన ఎవరినీ వివక్షకు గురిచేయరాదు' అంటూ చెన్నై హైకోర్టు న్యాయమూర్తి భరత చక్రవర్తి ఒక కేసులో రెండు రోజుల క్రితం ఆదేశాలు జారీ చేశారు. గత ఏప్రిల్‌లోనే మతపరమైన ఒక కేసు విషయంలో తీర్పు వెలువరిస్తూ, కులం మతంలో ఎటువంటి భాగం కాలేదని, ఏ కులం కూడా హిందూ దేవాలయాల మీద యాజమాన్యానికి ప్రత్యేకమైన హక్కులు లేవని, న్యాయమూర్తి భరత చక్రవర్తి స్పష్టం చేశారు. చెన్నైలోని కర్ణీశ్వరర్ తిరుకోయిల్ దేవాలయం ట్రస్ట్ సభ్యులను ఒకే కులం వాళ్లను నియమించాలని, అందుకు భిన్నంగా ప్రభుత్వం అన్ని కూలాలకు అవకాశం కల్పించడానికి బహిరంగ ప్రకటన చేసిందని దాఖలు చేసిన పిటిషన్‌పైన విచారణ జరిపిన న్యాయమూర్తి కులం ప్రాతిపదికన అర్హతలను నిర్ణయించరాదని, ఆ మతానికి చెందిన ఎవరినైనా ఆ బాధ్యతల్లో నియమించవచ్చునని న్యాయమూర్తి చాలా స్పష్టంగా పేర్కొన్నారు.ఇందుకు గాను, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వివేకానంద, ప్రముఖ తమిళ కవి భారతి దాసన్, అదే విధంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యాఖ్యలను ఉదహరించారు. ఆత్మకు కులం, స్త్రీ, పురుష భేదం లేదని వివేకానంద సూక్తిని తన తీర్పులో ఉదహరించారు. అదే విధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ 'కులం మానసిక రుగ్మత మాత్రమేనని, దీనికి ఎటువంటి భౌతికపరమైన రూపం లేదని అన్న మాటలను ఇక్కడ పేర్కొన్నారు. అదే విధంగా మరొక కేసులో కూడా భరత చక్రవర్తి సంచలనమైన వ్యాఖ్యలు చేశారు. భారత రాజ్యాంగం అందించిన శక్తివంతమైన స్ఫూర్తిని జస్టిస్ చక్రవర్తి చాలా బలంగా వినిపించారు. తమిళనాడులోని కుంద్రత్తూర్‌లోని అరుల్‌మిగ్ కామాచ్చి అమ్మన్ దేవాలయం నిర్వహన కోసం ఒక భక్తుడు విరాళం ఇవ్వడానికి ముందుకు వస్తే, ఆ దేవాలయం నిర్వాహకులు ఆయన అంటరాని కులానికి చెందిన వాడనే కారణంతో తీసుకోవడానికి నిరాకరించారు. ఇది చాలా విచిత్రంగా ఉంది. కానీ ఇది నిజం. ఇది కోర్టు వరకు చేరింది.ఈ విషయం హైకోర్టు జస్టిస్ భరత్ చక్రవర్తి స్పందిస్తూ 'ఈ దేశంలో వివిధ రూపాల్లో అంటరాని తనం కొనసాగుతున్నది. ఒక నిమ్న కులానికి చెందిన వ్యక్తి నుంచి విరాళం తీసుకోవడానికి నిరాకరించడమంటే ఇది కూడా అంటరాని తనాన్ని పాటించడమే. ఇది రాజ్యాంగంలో ఆర్టికల్ 17ను ఉల్లంఘించడమే' అంటూ రాజ్యాంగ విశిష్టతను, సర్వమానవ సమానతను జస్టిస్ చక్రవర్తి చాటి చెప్పారు.ఈ రెండు తీర్పులు ఈ దేశంలో హిందూ మతంలో ఉన్న అమానవీయ ధోరణులను బయటపెడుతున్నాయి. దేశంలోని చాలా చోట్ల ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. గతంలో తెలంగాణలోని ఖమ్మం జిల్లాలోని ఒక గ్రామంలో ఎస్‌సి కులానికి చెందిన ఒక వ్యక్తి అందరితోపాటు గ్రామంలోని దేవాలయం నిర్మాణం కోసం కృషి చేశారు. అయితే ఆ దేవాలయం ప్రారంభోత్సవ సమయంలో ఆయనను దేవాలయంలోనికి రానివ్వలేదు. అదే విధంగా ప్రారంభోత్సవ శిలా ఫలకంలో ఆయన పేరును తొలగించారు.అయితే కొంత మంది హిందూ ధర్మ పరిరక్షకులు మాత్రం అందరూ సమామేనని, హిందువులందరూ బంధువులేనని నినాదాలు మాత్రం ఇంకా చెబుతూనే ఉన్నారు. ఇటీవల ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అంటరానితనం మీద చాలా చోట్ల తన వ్యతిరేకతను తెలియజేశారు. తాగే నీటికి, దేవాలయ ప్రవేశానికి, శ్మశానంలో ఖననం, దహనం కోసం ఎటువంటి అంటరానితనం పాటించకూడదని స్పష్టం చేశారు. కానీ ఆచరణలో ఆయన మాటలను ఎవ్వరూ ఖాతరు చేయడం లేదు. ఆయన సంఘంలోని కింది స్థాయి నాయకులు కూడా ఆయన మాటలను పట్టించుకొన్నట్టు లేదు. ఇది ఒక దురదృష్టకరమైన అనుభవం. అయితే వివేకానంద, బాబా సాహెబ్ అంబేద్కర్ కొన్ని సార్లు గాంధీ లాంటి వాళ్ల అంటరానితనాన్ని తీవ్రంగా నిరసించారు. ముఖ్యంగా దేవాలయ పూజారులు కేవలం ఒకే కులానికి చెందిన వారు ఉండడం హిందూ మతానికి తీవ్రమైన నష్టం కాగలదని కూడా ప్రత్యేకించి బాబా సాహెబ్ అంబేద్కర్ స్పష్టం చేశారు.హిందూ మతానికి ఒక ప్రామాణిక గ్రంథం లేకపోవడం, ఎవరికి తోచిన విధంగా వాళ్ల మతాన్ని నిర్వచించడం, కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ఒక ఐక్యత బంధం లేకుండా పోయిందని, అందువల్ల హిందూ మతాన్ని అంగీకరించి, దానిని అనుసరించి, అమలు చేసే వ్యక్తులను ఎంపిక చేసి, అందుకనుగుణంగా మత సాంప్రదాయాలను, సంస్కృతినివారికి బోధించి, దాని ప్రాతిపదిక మీద పూజారులను ఎంపిక చేయడం వల్ల అందరికీ హిందూ మతం మీద హక్కు ఏర్పడుతుందని బాబా సాహెబ్ అంబేద్కర్ తన కుల నిర్మూలన గ్రంథంలో పేర్కొన్నారు. అసలు కులం ఏర్పడడానికి, అది బలంగావేళ్లూనుకోవడానికి ఒకే కులాన్ని పూజారి హక్కులను కల్పించడమని, అందువల్ల ఆ కులం తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి, ఇతర ప్రజలను వివిధ రూపాల్లో వేర్వేరుగా నిర్వచించి ఒక సమూహంగా ఉండకుండా చేస్తుందని, అంబేద్కర్ చాలా స్పష్టంగా తన గ్రంథంలో పేర్కొన్నారు. చెడును కాదు, మంచిని కూడా మనం మననం చేసుకుందాం. హిందూ ధర్మ పెద్దలు ఆ మంచిని కనీసం అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారని ఆశిద్దాం.దక్షిణాసియా దేశాల్లో భారత దేశం తర్వాత ప్రముఖమైన దేశాల్లో ఇండోనేషియా ఒకటి. ఈ దేశంలో 90 శాతం జనాభా ముస్లిం మతాన్ని అనుసరిస్తున్నారు. 15వ శతాబ్దం వరకు ఆ దేశం కూడా హిందూ, బౌద్ధ సాంప్రదాయాలనే అనుసరించింది. ఆ తర్వాత ముస్లిం ఆక్రమణల తర్వాత ముస్లిం దేశంగా మారిపోయింది. అటువంటి మెజారిటీ ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియాలో ఒకే ఒక రాష్ట్రం బాలిమాబాం హిందూ రాష్ట్రంగా మిగిలిపోయింది. మన దేశం నుంచి చాలా మంది ప్రతి సంవత్సరం బాలికి వెళ్లి వస్తుంటారు. అందమైన ప్రదేశాలు, మంచి వాతావరణం, ప్రజల ఆదరణ మనల్ని కట్టిపడేస్తుంటాయి. అయితే అంతకన్న ముఖ్యమైనది మరొకటుంది. మన దేశం నేర్చుకోవాల్సింది అక్కడే ఉంది.

# ముందు భారత్.. వెనుక బలూచ్. పాకిస్తాన్‌కు రెండువైపులా వాయింపుడు షురూ అయింది.

ముందు భారత్.. వెనుక బలూచ్. పాకిస్తాన్‌కు రెండువైపులా వాయింపుడు షురూ అయింది. బలూచ్ ముందు పాక్ తూచ్ అవుతోంది. %దీూా% ఫైటర్స్.. మొన్న పాక్ ఆర్మీ జవాన్ల దుస్తులు విప్పేశారు. ఇప్పుడు మరింత ఉధృతంగా దాడులు చేస్తున్నారు. పాక్ ఆర్మీని తరిమికొడుతున్నారు. బలూచిస్తాన్‌లో విజయకేతనం ఎగురవేస్తున్నారు.



పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. %దీూా% వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై %దీూా% దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను %దీూా% ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.

కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టరు.
పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. ”పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు%ొ% 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు..” అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.అది 1540 సంవత్సరం, భారతదేశపు మొట్టమొదటి మొఘల్ పాలకుడు బాబర్ కుమారుడు హుమాయున్, బీహార్‌కు చెందిన షేర్ షా సూరి చేతిలో ఓడిపోయాడు. హుమాయున్ భారతదేశం నుండి పారిపోయాడు. అతను పర్షియాలో అంటే ఇరాన్‌లో ఆశ్రయం పొందాడు. షేర్ షా సూరి 1545లో మరణించాడు. అవకాశాన్ని గ్రహించి, హుమాయున్ భారతదేశానికి తిరిగి రావాలని ప్రణాళిక వేయడం ప్రారంభించాడు. అప్పుడు బలూచిస్తాన్ గిరిజన నాయకులు ఈ ప్రణాళికలో అతనికి సహాయం చేశారు. బలూచ్‌ల మద్దతుతో, హుమాయున్ 1555లో ఢిల్లీపై తిరిగి నియంత్రణ సాధించాడు.
1659 సంవత్సరం. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఢిల్లీ పాలకుడు అయ్యాడు. అతని అధికారం పశ్చిమాన ఇరానియన్ సరిహద్దు వరకు విస్తరించింది. కానీ దక్షిణాన అతను నిరంతరం మరాఠాల నుండి సవాళ్లను ఎదుర్కోవలసి వచ్చింది. మరోవైపు బలూచి అధిపతులు మొఘల్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. బలూచి నాయకుడు మీర్ అహ్మద్ 1666లో ఔరంగజేబు నుండి బలూచిస్తాన్‌లోని రెండు ప్రాంతాలు %-% కలాట్, క్వెట్టాను స్వాధీనం చేసుకున్నాడు. నేడు బలూచిస్తాన్ ఉన్న ప్రదేశం చరిత్ర దాదాపు 9 వేల సంవత్సరాల నాటిది. ఆ సమయంలో ఇక్కడ మెహర్‌గఢ్ ఉండేది. ఇది సింధు లోయ నాగరికతలో ఒక ప్రధాన నగరం. దాదాపు 3 వేల సంవత్సరాల క్రితం సింధు లోయ నాగరికత ముగిసినప్పుడు, ఇక్కడి ప్రజలు సింధ్, పంజాబ్ ప్రారాలలో స్థిరపడ్డారు. దీని తరువాత ఈ నగరం వేద నాగరికత ప్రభావానికి లోనైంది.ఇక్కడ హిందువుల ప్రధాన శక్తి పీఠాలలో ఒకటి %-% హింగ్లాజ్ మాతా ఆలయం, దీనిని పాకిస్తాన్‌లో నాని కా హజ్ అని కూడా పిలుస్తారు. కాలక్రమేణా ఈ నగరం బౌద్ధమతానికి ప్రధాన కేంద్రంగా కూడా మారింది. ఏడవ శతాబ్దంలో అరబ్ ఆక్రమణదారులు ఈ ప్రాంతంపై దాడి చేసినప్పుడు, ఇక్కడ ఇస్లాం ప్రభావం పెరిగింది. బలూచిస్తాన్ పాకిస్తాన్‌లో అతిపెద్ద రాష్ట్రం, దాని భూభాగంలో 44 శాతం ఆక్రమించింది. జర్మనీ పరిమాణంలో ఉన్నప్పటికీ, దాని జనాభా కేవలం 15 మిలియన్లు, ఇది జర్మనీ కంటే 70 మిలియన్లు తక్కువ. బలూచిస్తాన్ చమురు, బంగారం, రాగి మరియు ఇతర గనులతో సమృద్ధిగా ఉంది. ఈ వనరులను ఉపయోగించడం ద్వారా పాకిస్తాన్ తన అవసరాలను తీర్చుకుంటుంది. అయినప్పటికీ, ఈ ప్రాంతం అత్యంత వెనుకబడింది. బలూచిస్తాన్‌లో పాకిస్తాన్‌పై ద్వేషం పెరగడానికి ఇదే కారణం. పాకిస్తాన్ ఆక్రమణ తర్వాత బలూచిస్తాన్‌లో ఐదు ప్రధాన తిరుగుబాట్లు జరిగాయి. ఇటీవలి తిరుగుబాటు 2005లో ప్రారంభమై నేటికీ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే భారత్ సహా మిగతా దేశాల మద్దతును కూడదీసుకుని.. పాకిస్తాన్ పాలకుల్ని కార్నర్ చేయాలన్నది బీఎల్ఏ స్కెచ్చులా కనిపిస్తోంది. ఈ పాచిక కనుక పారితే.. ఆసియా ఖండంలో కొత్త దేశంగా బెలూచిస్తాన్ జెండా ఎగరడం ఖాయం. ఇది మాత్రం పక్కా..!
ఆపరేషన్ సిందూర్ సమయంలో భారతదేశం చేసిన దాడి నుండి పాకిస్తాన్ ఇంకా కోలుకోలేదు. ఇంతలో, బలూచిస్తాన్‌లో పరిస్థితులు వేగంగా దిగజారిపోయాయి. బలూచిస్తాన్‌లో ఎక్కువ భాగం ఇప్పుడు పాకిస్తాన్ నియంత్రణ కోల్పోయింది. ఇప్పటికే మీర్ యార్ బలోచ్ సహా ప్రముఖ బలోచ్ నాయకులు బలూచిస్తాన్‌కు స్వాతంత్ర్యం ప్రకటించారు.%ఆపరేషన్ సిందూర్ సమయంలో భారతదేశం చేసిన దాడి నుండి పాకిస్తాన్ ఇంకా కోలుకోలేదు. ఇంతలో, బలూచిస్తాన్‌లో పరిస్థితులు వేగంగా దిగజారిపోయాయి. బలూచిస్తాన్‌లో ఎక్కువ భాగం ఇప్పుడు పాకిస్తాన్ నియంత్రణ కోల్పోయింది. ఇప్పటికే మీర్ యార్ బలోచ్ సహా ప్రముఖ బలోచ్ నాయకులు బలూచిస్తాన్‌కు స్వాతంత్ర్యం ప్రకటించారు. భారతదేశం తోపాటు ఐక్యరాజ్యసమితి నుండి గుర్తింపు, మద్దతును కోరుతున్నారు. ఇంతలో, బలూచిస్తాన్‌లోని ఎక్కువ భాగంపై పాకిస్తాన్ అధికారుల నియంత్రణ లేదంటూ బలూచ్ అమెరికన్ కాంగ్రెస్ సెక్రటరీ జనరల్ రజాక్ బలూచ్ ఒక పిడుగులాంటి విషయాన్ని వెల్లడించారు.

బెలూచిస్తాన్ %ూా+ూ% కి ఇచ్చిన ఇంటర్వ్యూలో బలూచ్ అమెరికన్ కాంగ్రెస్ సెక్రటరీ జనరల్ రజాక్ బలూచ్, పాకిస్తాన్ దళాలు చీకటి పడ్డాక క్వెట్టాను వదిలి వెళ్ళడానికి కూడా భయపడుతున్నాయని, బంగ్లాదేశ్ వంటి పరిస్థితి కోసం వేచి ఉండకుండా, సకాలంలో గౌరవంగా వెనక్కి తగ్గాలని పేర్కొన్నారు. ‘చీకటి పడ్డాక పాకిస్తాన్ సైన్యం క్వెట్టా నుండి బయటకు కూడా కదలదు’ అని అన్నారు. పాకిస్తాన్ అధికారులు కూడా ఈ పరిస్థితిని అంగీకరించారని, భద్రతా కారణాల దృష్ట్యా, సైన్యం సాయంత్రం 5 గంటల నుండి ఉదయం 5 గంటల మధ్య రోడ్లను క్లియర్ చేస్తుందని, కనీసం గస్తీ కూడా నిర్వహించదని ఆయన అన్నారు. బలూచిస్తాన్‌లో 70-80 శాతం ప్రాంతం ఇకపై పాకిస్తాన్ నియంత్రణలో లేదని రజాక్ బలూచ్ అన్నారు .బలూచ్ పోరాటానికి మద్దతు ఇవ్వాలని ప్రపంచ శక్తులను, ముఖ్యంగా భారతదేశం, యునైటెడ్ స్టేట్స్‌ను కోరింది. భారతదేశం మాకు మద్దతు ఇస్తే, బలూచిస్తాన్ తలుపులు భారతదేశానికి తెరుచుకుంటాయని ఆయన విజ్ఞప్తి చేశారు. మద్దతు ఆలస్యం చేయడం వల్ల బలూచిస్తాన్‌ను మాత్రమే కాకుండా మొత్తం ప్రాంతాన్ని ప్రభావితం చేసే అనాగరిక సైన్యం ఆవిర్భావానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. బలూచ్ ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వాలని, స్వయం నిర్ణయాధికారం కోసం వారి పోరాటాన్ని గుర్తించాలని ఆయన ప్రజాస్వామ్య దేశాలకు విజ్ఞప్తి చేశారు.
పాకిస్తాన్ ప్రావిన్సులలో శాంతిని నెలకొల్పాలని, సైనిక అణచివేతను వెంటనే ముగించాలని పిలుపునిస్తూ, బంగ్లాదేశ్ వంటి పరిస్థితిని ఎదుర్కోవడం కంటే పాకిస్తాన్ సైన్యం గౌరవంగా వెనక్కి తగ్గడం తెలివైన పని అని రజాక్ వ్యాఖ్యానించాడు.

ఇటీవలి కాలంలో బలూచిస్తాన్‌లో వేర్పాటువాద ఉద్యమం ఊపందుకుంది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ యోధులు పాకిస్తాన్ సైన్యం, చైనా ప్రాజెక్టులపై నిరంతరం దాడి చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం, బలూచ్ నాయకుడు మీర్ యార్ బలూచ్ పాకిస్తాన్ నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. అతను సోషల్ మీడియాలో, బలూచిస్తాన్ పాకిస్తాన్ కాదని రాశాడు. పాకిస్తాన్, చైనాతో ఉద్రిక్తతల మధ్య మీర్ భారతదేశానికి మద్దతుగా తన స్వరాన్ని పెంచారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావిస్తూ, నరేంద్ర మోదీ, మీరు ఒంటరివారు కాదని, మీకు బలూచ్ దేశభక్తుల మద్దతు ఉంది అంటూ ఉగ్రవాద వ్యతిరేక పోరాటానికి మద్దతు పలికారు.“పాకిస్తాన్ సొంత ప్రజలు పంజాబీలు, వారు వైమానిక బాంబు దాడులను, బలవంతపు అదృశ్యాలను, మారణహోమాన్ని ఎప్పుడూ ఎదుర్కోలేదు” అని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో రాయబార కార్యాలయాన్ని అనుమతించడం ద్వారా బలూచిస్తాన్ సార్వభౌమత్వాన్ని గుర్తించాలని మీర్ యార్ బలూచ్ భారతదేశాన్ని కోరారు. శాంతి పరిరక్షక మద్దతు కోసం ఐక్యరాజ్యసమితిని కోరారు.

# ఫలిస్తున్న మోదీ ప్రభుత్వ ప్రయత్నాలు.. ప్రపంచంలో 4వ అతిపెద్ద దేశంగా భారత్!

ఫలిస్తున్న మోదీ ప్రభుత్వ ప్రయత్నాలు.. ప్రపంచంలో 4వ అతిపెద్ద దేశంగా భారత్!
భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నాయి. 2014-15లో 105 దేశాలు ఉన్నాయి. 2024-25లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల (%ూమీ%) సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది.
%భారత ప్రభుత్వం అనేక రంగాలపై ఏకకాలంలో పనిచేస్తోంది. దేశ ఆర్థిక వ్యవస్థను పెంచడానికి తయారీ రంగానికి ప్రాధాన్యత ఉన్న చోట ప్రోత్సహిస్తోంది. మరోవైపు, ఎగుమతులను పెంచడంపై ప్రభుత్వం వేగంగా కృషి చేస్తోంది. అటువంటి పరిస్థితిలో, ప్రభుత్వం పడిన కష్టానికి ఇప్పుడు ఫలితం దక్కుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు, ఎగుమతులకు సంబంధించి భారతదేశానికి వచ్చిన వార్తలను బట్టి, ప్రపంచ స్థాయిలో భారతదేశం తన బలాన్ని అమాంతం పెంచుకుంటోంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతి పరంగా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద దేశంగా అవతరించింది.
భారతదేశం ఇప్పుడు సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులలో నాల్గవ అతిపెద్దదిగా అవతరించింది. 2014-15లో 105 దేశాలు భారతీయ సముద్ర ఉత్పత్తులను దిగుమతి చేసుకోగా, 2025 ఆర్థిక సంవత్సరంలో 130 దేశాలు పెరిగాయని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024-25లో, భారతదేశం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల (%ూమీ%) సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేయగా, 2014-15లో ఇది 10.51 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. ఆక్వాకల్చర్ పద్ధతుల్లో పురోగతి, మెరుగైన కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ నాణ్యత నిబంధనలకు కట్టుబడి ఉంది. దీంతో దేశ సముద్ర ఎగుమతులు 2015 ఆర్థిక సంవత్సరంలో %వి%5.4 బిలియన్ల నుండి 2024-25 నాటికి %వి%7.2 బిలియన్లకు పెరుగుతాయని భావిస్తున్నారు. ఈ విస్తరణ భారతీయ సముద్ర ఉత్పత్తులకు పెరుగుతున్న ప్రపంచవ్యాప్తంగా డిమాండ్‌ను, అధిక విలువ కలిగిన మార్కెట్లలోకి ప్రవేశించడానికి ఎగుమతిదారులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఒక అధికారి తెలిపారు. ఎగుమతి గమ్యస్థానాలు ఈ వైవిధ్యీకరణ మార్కెట్



నష్టాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వృద్ధికి అవకాశాలను తెరుస్తుందని ఆయన అన్నారు.

సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశం ర్యాంకింగ్ 2014-15లో ఎనిమిదవ స్థానం నుండి నాలుగు స్థానాలు మెరుగుపడింది. ఇది ప్రపంచ మార్కెట్‌లో దాని పెరుగుతున్న పోటీతత్వాన్ని, విశ్వసనీయతను సూచిస్తుంది. గత దశాబ్దంలో భారతదేశ సముద్ర ఎగుమతులు పరిమాణం, విలువ పరంగా బలమైన వృద్ధిని కనబరిచాయని, ప్రపంచ సముద్ర ఆహార వాణిజ్యంలో దేశాన్ని ప్రధాన పాత్రధారిగా నిలబెట్టాయని అధికారి తెలిపారు. ఈ కాలంలో 3.15 శాతం సమ్మేళన వార్షిక వృద్ధి రేటుతో, భారతదేశం ప్రపంచ సగటు వృద్ధి రేటు 2.7 శాతం కంటే ముందుంది, అంతర్జాతీయ మత్స్య రంగంలో దాని వృద్ధి స్థానాన్ని మరింత బలోపేతం చేసింది.